విశాఖ ఉక్కు కర్మాగారానికి నీరు సరఫరా చేసేందుకు సంకల్పించిన ఏలేరు రిజర్వాయర్ కాలువల ప్రస్తావనకు కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖను విధుల అడగాలని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ వెంకట్రావు చెప్పారు ఈ పథకానికి మొత్తం రు. 107 కోట్లు అవుతాగలదని అంచనా. 83-84 సంవత్సరంలో ఈ పథకం పూర్తి చేసేందుకు రు. 75 కోట్లు అవసరమని అయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 70 వేల పాడు బడ్డ బావులు ఉన్నాయని వీటిలో హెచ్చు పరిశీలన తాత్కాలికమైనదని మంత్రి చెప్పారు. వచ్చారాన్ని, అవసరాన్ని బట్టి శాశ్వతమైన పరిశీలనను శాశ్వతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అయన వివరించారు.

అనకాపల్లి పోలీసుకు 20 మంది పైగా ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు ఇన్సబిక్టర్ లో ఉన్నారని ఒక ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

తెలుగు దేశం పక్ష కాంగ్రెస్(ఐ) పార్టీకి ప్రమాదం ఏమీ లేదని శ్రీ ఎంకట్రావు అన్నారు. "తెలుగు దేశం పెద్ద శక్తిగాదు, అయితే దాని బలాన్ని తక్కువగా అంచనా వెయ్యరాదు" అని అయన అన్నారు.

కృష్ణా జిల్లాలో ఏ నియోజక వర్గం నుండైనా మిత్రుల్ని పోటీ చేయవలసిందిగా పార్టీ ఎదిస్తాన వర్గం అడిగితే ఏమిచేస్తారని ప్రశ్నించగా, తన కోర నియోజక వర్గం ఉందనీ, గత 16 ఏళ్ళుగా అక్కడి ప్రజలకు సేవ చేస్తుండగా తాను ఆ నియోజకవర్గం నుండి బయటకు పోవలసిన అవసరం లేదని అయన అన్నారు.

తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు గుడివాడ నుండి పోటీ చేసినా కాంగ్రెసు(ఐ) కు నియోజకవర్గాలు హెచ్చుగా ఉన్నాయని అయన మరో ప్రశ్నకు బదులు చెప్పారు. శ్రీ ఎన్.టి.ఆర్.కు ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ కె. సత్యనారాయణ గట్టి పోటీ యివ్వగలరని శ్రీ వెంకట్రావు తెలిపారు.

ప్రజల కాంగ్రెసు (ఐ) కు మద్దతు యిస్తున్నారని, వారి సహకారం ఉంటే కృష్ణా జిల్లాలోని అన్ని స్థానాలు కాంగ్రెస్ (ఐ) గెలుచుకోగలదని మంత్రి అన్నారు.

సంజయ్ మంచ్‌కి మరో సీటు ఇచ్చేందుకు ఎన్. టి. ఆర్. నిరాకృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు డిసెంబరు 8.

తెలుగుదేశం, సంజయ్ విచార్ మంచ్‌ల మధ్య ఎన్నికలపొత్తు జరగాలి. మంచ్ నాయకురాలు శ్రీమతి మేనకాగాంధి మంగళవారం ఉదయం తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్ టి. రామారావుతో కలుసుకొని, సీట్ల పద్ధతుల గురించి చర్చించారు. మంచ్ నాయకుడు శ్రీ జె. ఎస్. మిశ్రా బుధవారం మరోసారి శ్రీ రామారావుతో కలుసుకొని చర్చలు జరిపారు.

మంచ్‌కు ఐదుస్థానాలు ఇవ్వడానికి శ్రీ రామారావు మంగళవారం అంగీకరించిందనీ, మరోస్థానం ఇవ్వవలసిందిగా శ్రీ మిశ్రా బుధవారం రామారావును కోరారు. రంగారెడ్డిజిల్లా చేవెళ్ళ నియోజకవర్గం లోని మంచ్ అభ్యర్థి శ్రీ వి. మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా తెలుగుదేశం పోటీ పెట్టరాదని అభ్యర్థి గెలిపించాలని శ్రీ మిశ్రా కోరారు.

చేవెళ్ళకో మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ జలపిరాంను తమ అభ్యర్థిగా పోటీ చేయించాలని తెలుగుదేశం పట్టబట్టింది. చివరకి తెలుగుదేశంకు చేవెళ్ళ స్థానాన్ని వదిలి పెట్టడానికి శ్రీ మిశ్రా అంగీకరించవలసని వచ్చింది.

ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో శ్రీ రామారావుతోపాటు శ్రీమతి మేనకా గాంధి కూడా పాలొనే విషయమై శ్రీ మిశ్రాతో తెలుగుదేశం నాయకులు చర్చించారు. శ్రీమతి మేనకా డిసెంబర్ 20 తర్వాత మరోసారి ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్రంలో పర్యటిస్తారు.

రాష్ట్రంలో తాముపోటీచేసే ఐదు స్థానాలలో అభ్యర్థుల జాబితాను మంచ్ జాతీయ కార్యవర్గం రేపు ఢిల్లీలో ప్రకటిస్తుందని శ్రీ మిశ్రా "ఆంధ్ర పత్రిక"కు చెప్పారు.

కాపు సభలో కేవలం లాంఛన ప్రాయమైన ప్రాతినిధ్యం కోసమే తాముపోటీ చేస్తున్నామని, విజయవాడ దేశం కాంగ్రెస్ (ఐ)కు జాతీయ ప్రయోజనాలు దృష్టిలోనుంచి తమ సహకారం ధ్యేయమని అయన అన్నారు. ఈ ఐదుస్థానాల్లో తెలుగుదేశం తమ అభ్యర్థులకు వద్దకు నిస్తుందని మిగతా చోట్లలో మాత్రమే అభ్యర్థికి మద్దతు ఇస్తుందని అయన చెప్పారు.

శ్రీ మిశ్రా ఈరోజు సాయంత్రం బెంగుళూరు వెళ్ళి కర్నాటకలో మంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

మంగళవారం సమితి అధ్యక్షుడు శ్రీ రాజిరెడ్డి, కరీంనగర్‌లో శ్రీ మృత్యుంజయం, పెద్దపల్లిలో శ్రీ ప్రకాశరావు మంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తారని తెలిపింది.



సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళమిస్తున్న ప్రధాని శ్రీమతి గాంధి.

అనంతపురంజిల్లాలో తెలుగుదేశం అభ్యర్థులు

అనంతపురం జిల్లాలోని యీడిగువ నియోజకవర్గాలలో తెలుగుదేశం యీ క్రింది పేర్కొన్న అభ్యర్థులను నిర్ణయించినట్లు తెలుస్తోంది.

అనంతపురం, శ్రీ డి. జగన్నాథ స్వామి. హిందూపురం — శ్రీ రంగనాయకులు. గోరంట్ల-డాక్టర్ శేషన్న పెనుగొండ శ్రీ పూల రామచంద్రరెడ్డి, పల్లమాడ — శ్రీరామచంద్రారెడ్డి, ధర్మవరం—శ్రీ దాడిశెట్టి నాగిరెడ్డి, రాయదుర్గం—శ్రీ భీమరెడ్డి కదిరిలో ఒక ముస్లింను నిర్ణయించినట్లు కూడా తెలిపింది.

అనంతపురం అభ్యర్థి శ్రీ జగన్నాథస్వామి పూర్వం జనతా తరపున కదిరి నుండి రెండుసార్లు పోటీచేసి ఓడిపోయారు. ఈయన కాంగ్రెస్‌వాడే శ్రీ పూల రామచంద్రారెడ్డి సర్పంచ్ శ్రీరామచంద్రారెడ్డి స్వాతంత్రవాది. అయన అనంతపుర కాంగ్రెస్ తరపున శాసన సభ్యుడుగా ఎన్నికయ్యారు. తదనంతర జనతాలోచేరి 77, 80 లోక్‌సభ ఎన్నికలలోను, 78 అసెంబ్లీ ఎన్నికలలోను ఓడిపోయారు.

గోరంట్ల అభ్యర్థి విషయమై కొంత తర్జనభర్జన జరగినట్లు తెలిసింది. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం తరపున పట్టిన పట్టీలకులు కొత్తచెరువు సర్పంచ్ శ్రీ పి. ఎస్. వెంగన్న పేరు ను సిఫార్సుచేసినట్లు తెలిసింది. అయితే ఆ పార్టీ తరపున పోటీ చేయడానికి అయన సుముఖతను వ్యక్తం చేయనందున డాక్టర్ శేషన్నను అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ అయ్యపురెడ్డి (ఇం.కాం.) తిరిగి నిలబడే అభిప్రాయం లేదనీ, అయన తమ పెద్దన్నకుమారుడు శ్రీ దివాకరరెడ్డి పేరు సిఫార్సుచేశారని అంటున్నారు. శ్రీ దివాకరరెడ్డి పార్టీ మెంబరుకుమారుడు శ్రీ అయ్యపురెడ్డి అన్నగారికొడుకు. ఈయన ఇటీవలి, శ్రీ అయ్యపురెడ్డికి గాని ఇం. కాం. టికెట్టు లభిస్తే తమపార్టీ అభ్యర్థి సులభంగా నెగ్గగలదని తెలుగుదేశం వారు భావిస్తున్నారు. అలాగాక శ్రీ పి. ఎస్. వెంగన్నకు ఇం. కాం. అభ్యర్థిత్వం లభిస్తే తమపార్టీ గట్టిపోటీ ఎదుర్కొనవలసి వస్తుందనికూడా వారు అంటున్నారు.

బంగ్లాకు మరింతగా చైనా రక్షణ సామగ్రి

బీజింగ్, డిసెంబరు 8

బాంగ్లాదేశ్ తన రక్షణ స్థోమతను పటిష్టం చేసుకునేందుకు మరింతగా చైనా నుండి రక్షణసామగ్రిని పొందవచ్చునని తెలుస్తోంది.

బాంగ్లాదేశ్ ప్రధాన సైనిక సలహాదారి కాని లెఫ్టినెంటు జనరల్ ఎర్షాద్ ఇక్కడకు వచ్చారు. రక్షణసామగ్రి సరఫరాకు సంబంధించిన ఒప్పందంపై అయన సంతకం పెట్టవచ్చు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, డిసెంబరు 8.

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు తగ్గినట్లు తెలుస్తోంది.

కిరాణా :

పసుపు పొడి	రు. 332.00
కొత్తది	రు. 235.00
పొడి పొడి	రు. 320.00
కొత్తది	రు. 240.00
పొడి పొడి	రు. 245.00
కొత్తది	రు. 230.00
గోధుమలు అన్ని	రు. 310.00
నర్సాపూర్	రు. 300.00
తెల్లని	రు. 210.00
పప్పులు	రు. 155.00
మొక్క జొన్న	రు. 135.00
రాగులు	రు. 114.00
సజ్జలు	రు. 120.00
ఆముదాలు	రు. 280.00
నువ్వులు	రు. 710.00
మిర్చి మేలిరకం	రు. 715.00
బోల్డి	రు. 500.00
నువ్వు కొమ్ములు	
కొట్టిన	రు. 515.00
పల్లిపాయలు	రు. 65.00
దనియాలు	రు. 500.00
చింతపండు	రు. 820.00
పెద్దది	
విజాగాపాడ్ రకం	రు. 200.00
అనకాపల్లి రకం	రు. 300.00

10 కిలోల బారుగాయల ధరలు:

హిస్సాంగంజ—	
బంగాళాదుంపలు	రు. 17.00
ఉమాలోలు	రు. 13.00
బెండకాయలు	రు. 25.00
వంకాయలు	రు. 20.00
పచ్చిమిర్చి	రు. 13.00
మీరాలం మండీ :	
బంగాళాదుంపలు	రు. 18.00
ఉమాలోలు	రు. 20.00
బెండకాయలు	రు. 20.00
వంకాయలు	రు. 30.00
పచ్చిమిర్చి	రు. 20.00
పత్తి మండీ :	
ఉమాలోలు	రు. 14.00
బెండకాయలు	రు. 22.00
వంకాయలు	రు. 25.00
పచ్చిమిర్చి	రు. 15.00
పళ్ళమార్కెట్‌లో ధరలు :	
పచ్చరటిపళ్ళు డజన్	రు. 25.00
హైదరాబాదీ 100	రు. 50.00
ఆపిలి 100	
రాయలి డెలిషియస్	రు. 160.00
మహారాజ	రు. 70.00
బాక్స్ కె.జి.అవాన్ షాపా	రు. 5.00
విత్తనాలు లేని రకం	రు. 9.00

కోడిగుడ్ల ధరలు

హైదరాబాద్, డిసెంబర్ 8

కొండాపూర్ మార్కెట్ ధర :

నూటికి	రూ. 41.00

హైదరాబాద్‌లో రైతులందించే కొనుగోలు ధర

నూటికి	రూ. 37.00
కొనే ధర	రు. 39.00
చిల్లర ధర నూటికి	రూ. 40.00

సింగరేణి కాలరీస్ సిబ్బంది సమ్మె విరమణ

హైదరాబాదు, డిసెంబరు 8:

సింగరేణి కాలరీస్‌లో పని చేసున్న 11 వేల పైచిలుకు కార్మికులు, ముస్లీలు, మెకానిక్ మైనింగ్ అసరేటర్లు, హెల్పర్లు 18 రోజులుగా సాగించిన సమ్మెను రేపు విరమిస్తరనున్నారు.

గ్రేడులు కాలగిరీలను సవరించాలని, అనుకూల పత్రాలను ఇవ్వాలని కోరుతూ వారి సమ్మె చేశారు.

కాలరీస్ మేనేజ్‌మెంటుతో ఒప్పందం కుదిరిన పరిణామం సమ్మె విరమింపజేయడానికి, సమ్మెకు పిలుపు నిచ్చిన వివిధ కార్మిక సంఘాలు అంగీకరించినట్లు ఒక సమిష్టి ప్రకటన వెలువడింది.

రీజనల్, ఏరియా, కార్పొరేట్ స్థాయిలలో గుర్తింపు పొందిన సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి, సమ్మె వల్ల ఉత్పత్తికు గురైన కార్మికులకు ఆర్థికంగా దెబ్బ ఇవ్వ దానిని రాబట్టుకోవడానికి, సమ్మెచేసిన కార్మికులపై శిక్ష పాటించు చర్యలు తీసుకోకుండా ఉండటానికి మేనేజ్‌మెంటు అంగీకరించినట్లు ఈ ప్రకటన తెల్పింది.

కంపెనీ చైర్మన్ మేనేజింగు డైరక్టరు, లేబర్ ఎడిక్యూటివ్ డైరక్టర్ కార్మిక సంఘ ప్రతినిధుల సమిష్టి సమావేశాన్ని ప్రాంతీయ లేబర్ కమిషనరు (హైదరాబాదు) ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలు ఇక్కడ నిన్న నేడు జరిగాయి.

ఈ రాజీ వ్యవహారం గురించి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు తెల్పవలసి ఉన్నదని, ఈ వ్యవహారం పరిశ్రమి వివాదాల సంఘం పరిష్కరించేందుకు కూడా విచారణకు పంపుతున్నదని, అందువల్ల సమ్మె విరమించాలని లేబర్ కమీషనరు కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాలరీ మజ్దూర్ సంఘ, సింగరేణి కాలరీస్ ఇంజనీరింగ్ సబార్డినేట్ సంఘం, గుమాస్తాల సంఘం, డ్రైవర్ల సంఘం ఈ ప్రకటన జారీ చేసింది.

సమ్మెవల్ల సింగరేణి కాలరీస్ కాలూకు వెళ్లంపల్లి, రామగుండం, కొత్తగూడెం బొగ్గుగనులలో ఉత్పత్తి దెబ్బతిన్నది.

ఎన్. జి. ఓ. ల ఆందోళన రెండవదశ

హైదరాబాదు, డిసెంబరు 8:

ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రేపటినుంచి తమ ఆందోళనలో రెండవదశ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎం. కోటేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు. ఈ కార్యక్రమం రెండు రోజులు -9, 10 తేదీలు సాగుతుంది. ఈ రెండురోజులు వందాయతీ సమితి స్థాయినుంచి రాష్ట్రస్థాయివరకు రిలే నిరాహారదీక్షలను జరిపి, 10 వ తేదీ సాయంకాలం ఊరేగింపు, బహిరంగ సభ జరుపుతారు. ఈ సభలో కార్మిక సంఘాల నాయకులు ప్రసంగిస్తారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో 24 సంస్థలు పాల్గొంటున్నాయి. తమ న్యాయమైన కోర్కెల సాధనకు జరిపే పోరాటంలో ఇతర సోదరసంస్థల, కార్మికసంఘాల, ప్రజల మద్దతును, సహకారాన్ని పొందడానికి యీ కార్యక్రమం తలపెట్టారు.

ఈనెల 1, 2 తేదీలలో రాష్ట్రవ్యాపంగా ఉద్యోగులు వల్లదాడ్లీలను ధరించి లంచ్ సమయంలో ప్రదర్శనలు జరపాలన్న జె. సి. ఎ. యు విజ్ఞప్తిని అయ్యపడం చేసినందుకు ఉద్యోగులను అయన అభినందించారు. అయితే దాలా కాలంగా అసంతృప్తంగా ఉన్న రాష్ట్ర ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించడం వల్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరిని అయన గర్హిస్తూ ఆరు అంశాలుంటి ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవక పోవడం విచారకరమన్నారు.

ఈ పరిస్థితులలో ఈనెల 14వ తేదీ అర్ధరాత్రి నుంచి విరసరహిత సమ్మె చేయడం తప్పనిసరి కావచ్చునని, అందుకు ఉద్యోగులు సంసిద్ధంగా ఉండాలనీ సంఘం అధ్యక్షుడు విజ్ఞప్తి చేసూ సమస్యలను సత్వరం పరిష్కరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

లోక్‌దళ్ అభ్యర్థుల జాబితా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 8

లోక్‌దళ్ రాష్ట్రంలో పోటీచేసే 47స్థానాలలో 41 స్థానాలకు తమఅభ్యర్థుల జాబితాను బుధవారం ఇక్కడ పత్రికలకు విడుదల చేసింది.

సోంపేట — శ్రీ గొట్టిపల్లి సన్నబెక్కిలి — శ్రీ బి. నారాయణస్వామి పాతపట్నం—శ్రీ పైలా సుబ్బారావు ఉమకూరు— శ్రీ వి. తిరుపతి రావు పాలకొండ (హరిజన)-శ్రీ యు. రామకృష్ణ, విశాఖపట్నంవన్ —శ్రీ పి. రాజారామ్ మోహన్ రాయ్ (అడ్వకేట్) చోడవరం శ్రీ వి. సింహాచలంనాయుడు లేదా శ్రీ రాజపేట రామినాయుడు యలమంచిలి శ్రీ రంగా చిన పెంకటస్వామి రాజేరేవు శ్రీ బి. ఎస్. ఎ. స్వామి (అడ్వకేట్) రెండుబూరు డాక్టర్ బి. వి. గోపాలకృష్ణ జగ్గయ్యపేట శ్రీ పి. హెచ్. హృన్దచంద్రరావు మల్లేశ్వరం శ్రీ టి. కిసిరెడ్డి రాఘవరెడ్డి అవనిగడ్డ శ్రీ వెకం అప్పన్నరావు పుయ్యూరు శ్రీ పద్దెళోపాలాద్రీశ్వరరావు కూచినపూడి శ్రీ ఇ. సుబ్బారావు ప్రత్తిపాడు డాక్టర్ కె. సదాశివరావు గుంటూరు2శ్రీ ఐ. సుబ్బారెడ్డి అడ్వకేట్ (1)మూడుబూరు శ్రీ ఎన్. పట్టాభిసీతారామయ్య అద్దంకి శ్రీ ఎన్. దశరథ రామయ్యపరుచూరు వల్లపోలుసాంబయ్య, కావలి-శ్రీ ఎం. మాధవరావు, సూళూరుపేట-శ్రీ బి. వెంకటరమణయ్య, ఉదయగిరి-శ్రీ డి. నరసింహం, పత్తిపాడు (రిజ)-శ్రీ ఎం. జయరామయ్య, తిరువలి-శ్రీ ఎం. సుబ్రహ్మణ్యరెడ్డి, శ్రీకాళహస్తి-శ్రీ బి. శ్రీనివాసులు, కడప-శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి, కమలాపురం-శ్రీ ఎం. వి. గంగిరెడ్డి, కదిరి-శ్రీ టి. వర్రప్పయ్య, నల్లమడ-శ్రీ రామిరెడ్డి, హిందూపురం-శ్రీ పి. మృత్యుంజయరాజు, నాగరకర్నూలు-శ్రీ ఎం. మాధవరెడ్డి, జడ్చర్ల-శ్రీ ఎం.మాసిరెడ్డి, వేపాల్ల-శ్రీ పి. ఇంద్రారెడ్డి, నిర్మల్-శ్రీ ఎ. పద్మనాభరెడ్డి, కొమలాపూర్ - శ్రీ ఎ. జనార్దన్ రెడ్డి, పరిగి - శ్రీ నాథర్ పలిమిట్టా. వికారాబాద్ దామోదర్. వనగల్లు-శ్రీ టి. ఎస్ ఎన్. స్వామి, పేమూరు - శ్రీ ఎం. రత్నప్రసాద్, బూరుగుపూడి-శ్రీ బి. కోటేశ్వరప్రసాదరావు.

ఈ 41 స్థానాలు పోగా, మిగతా ఆరు స్థానాలకు ఒకటిరెండు రోజులలో అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారు. ఇబ్రాహీంపట్నం, హుజూర్‌నగర్, పరకాల, పాలకుర్తి, పైడిపల్లి, సిరిసిల్ల, సిందరాబాదు శ్రీ జగదీశ్వర్. యాకత్‌పురా శ్రీ కె. శేషాద్రి, పైగాబాద్: శ్రీ ఎ. ఆర్. కె. పంజ్ద (చాదర్ఘాట్).

తాండూరు శ్రీ రెడ్డి పెంటయ్య, వికారాబాద్ శ్రీ ఎన్: జంగయ్య. వీరంతా ఇండిపెండెంటు అభ్యర్థులు.

కరీంనగర్, డిసెంబరు 8

జిల్లా ప్రధాన ఆసుపత్రి కరీంనగరంలో జనవరి 22, 23 తేదీలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శస్త్ర చికిత్సాశిబిరం జరుపబడుతుంది.

పోటీ చేస్తున్నామా అయన చెప్పారు. ఉదయగిరి 32 సంవత్సరాలుగా శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు నియోజక వర్గమని, గత పార్టీ అయినే యువకుడైన శ్రీ వెంకయ్య నాయుడుపై పోటీకి ప్రోత్సహించి దగ్గుబాటి ప్రజల జనాభాలో ఉన్నారు అయన గురువారం వెళ్లారు.

పోలీసు కాల్పుల్లో ఒక స్త్రీ మృతి

కలకత్తా, డిసెంబరు 8

బాడియాజిల్లా కరీంపురం పోలీసు స్టేషన్ పరిధిలో రైతుల దాడిని నిలవరించేందుకు పోలీసులు జరిపిన కాల్పులలో ఈ ఉదయం ఒక స్త్రీ మరణించింది.

ఒకరైతు పొలంలో పనిచేయకుండా మరో రైతు కట్టుబడిపనుకున్నారు బలవంతంగా కోసుకుపోయారని, పోలీసులు వారి ఇంటికి వెళ్ళగా మారణాయుధాలతో ఆ రైతు కుటుంబంలో వారిపై దాడికి దిగారని, అందువల్ల పోలీసులు కాల్పులు జరపాల్సివచ్చిందని తెలిపింది.

13 నామినేషన్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 8:

జనవరి 5 వ తేదీ జరిగే శాసన సభ ఎన్నికలకై జంటనగరాలలో 11 మంది, రంగారెడ్డి జిల్లాలో ఇద్దరు బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు.

నవనగర్ నియోజక వర్గానికి నగర పి. పి. ఎం. కార్యదర్శి శ్రీ ఎన్. పి. భాస్కరరావు. తెలుగుదేశం అభ్యర్థిగా సర్దార్ సుమేర్‌సింగ్, ఇండిపెండెంటు అభ్యర్థిగా డాక్టర్ జి. ఆర్. ఎల్. మూర్తి నామినేషన్లు వేశారు. ఇక ఇలా ఉండగా సికిందరాబాదు కంటోన్మెంట్ స్థానానికి జనతా వారి అభ్యర్థిగా శ్రీ డి. హనుమంతరావు నామినేషన్ వేశారు.

నవధ నియోజక వర్గాలలో నామినేషన్లు వేసినవారు అపిఫ్‌సగర్ శ్రీ డి. వి. ఎస్. ఎన్. మూర్తి ముషీరాబాద్ శ్రీ సయ్యద్ ఎకీర్ హుస్సేన్, శ్రీ ఎ. ఐ. దేవసహాయం ఎలక్ పేట శ్రీ బురి లక్ష్మి, సికిందరాబాదు శ్రీ జగదీశ్వర్. యాకత్‌పురా శ్రీ కె. శేషాద్రి, పైగాబాద్: శ్రీ ఎ. ఆర్. కె. పంజ్ద (చాదర్ఘాట్).

తాండూరు శ్రీ రెడ్డి పెంటయ్య, వికారాబాద్ శ్రీ ఎన్: జంగయ్య. వీరంతా ఇండిపెండెంటు అభ్యర్థులు.

సంజయ్ విచార్ మంచ్ అభ్యర్థులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 8:

తెలుగుదేశం పక్షాన సంజయ్ విచార్ మంచ్ అభ్యర్థులు ఇద్దరు పోటీ చేస్తారని, లోక్‌దళ్ రెండు వర్గాల నాయకులు తమకు మద్దతుగా రాష్ట్రంలో ప్రచారం చేస్తారని అయన చెప్పారు. లోక్‌దళ్(కె) నాయకులు శ్రీ కర్పూరీఠాకూర్, శ్రీ కార్తి పెర్వాడెక్కలు, లోక్‌దళ్ (సి) నాయకులు శ్రీ బరిలేసింగ్, శ్రీ ఎస్.ఎన్. మిశ్రాలు కూడా ప్రచారంలో పాల్గొంటారని శ్రీ సుందర్ పత్యనారాయణ తెలిపారు.

తమకు ప్రస్తుతం ఇరువురు ఉన్నారు అయన గురువారం వెళ్లారు.

మద్దూరు సమ్మిరెడ్డి తెలుగుదేశం పార్టీకి రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 8:

కరీంనగర్ జిల్లా పార్టీ అభ్యర్థుల ఎంపికలో మార్పు చేసినందుకు నిరసనగా శ్రీ మద్దూరు సమ్మిరెడ్డి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసినట్లు బుధవారం ఇక్కడి పత్రికలకు విడుదల చేసింది.

నిజాం ఉక్కు కర్మాగారానికి నీరు సరఫరా చేసేందుకు సంకల్పించిన ఏలేరు రిజర్వాయర్ కాలువల ప్రస్తావనకు కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖను విధుల అడగాలని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ వెంకట్రావు చెప్పారు ఈ పథకానికి మొత్తం రు. 107 కోట్లు అవుతాగలదని అంచనా. 83-84 సంవత్సరంలో ఈ పథకం పూర్తి చేసేందుకు రు. 75 కోట్లు అవసరమని అయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 70 వేల పాడుబడ్డ బావులు ఉన్నాయని వీటిలో హెచ్చు పరిశీలన తాత్కాలికమైనదని మంత్రి చెప్పారు. వచ్చారాన్ని, అవసరాన్ని బట్టి శాశ్వతమైన పరిశీలనను శాశ్వతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అయన వివరించారు.

నిజామాబాద్ ఎన్నికల దృశ్యం

(1-వ పేజీ తరువాయి)

చేయవచ్చు. మొత్తం 18 మంది చిన్నా పెద్దా నాయకులు కాంగ్రెస్(ఐ) టికెట్టుకు దరఖాస్తు పెట్టుకున్నారు.

శాసనసభ్యులు ఎన్నికలలో ఓడిపోయిన శ్రీ డి. శ్రీనివాసరావు న్యాయవాది శ్రీ ఎడ్ల సరసింహారావు, యువజన కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ ఎన్. ఆదెన్న, ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ కిషన్ టికెట్టుకై తీవ్రంగా పోటీ పడుతున్నారు. శ్రీ శ్రీనివాసరావుకు గానీ, శ్రీ సర్వింగరావుకు గానీ టికెట్ దొరకవచ్చని అనుకుంటున్నారు.

కార్మికనాయకుడు శ్రీ ఎ. పోశెట్టి ఇండిపెండెంటుగా ప్రజాస్వామ్యసంఘం తరపున పోటీచేయవచ్చు. మున్నిసిపల్ ఓట్లు ఎక్కువగా ఉన్నందున ముస్లిమ్ అభ్యర్థికికూడా గెలిచేఅవకాశాలున్నాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ (ఐ) పట్లగల అసంతృప్తి ప్రతిపక్షాలకు లాభం చేకూర్చగలదని భావిస్తున్నారు.

జనతా అభ్యర్థిగా శ్రీ ఎగోండిస్వామి తెలుగుదేశం తరపున శ్రీ డి. సత్యనారాయణ పోటీ చేయనున్నట్లు తెలిపింది. (హి. స.)

అమెరికాకు రష్యా హెచ్చరిక

మాస్కో, డిసెంబరు 8:

అమెరికా యం. యక్స్ మిసైలీలను రూపొందిస్తే సోవియట్‌కూడా ఇలాంటి మిసైలీలను తయారుచేస్తుందని సోవియట్ రక్షణమంత్రి శ్రీ డి మిత్రీ ఉస్తినోవ్ హెచ్చరించాడు.

సోవియట్ యూనియన్ తయారు చేసే మిసైలీ యం. యక్స్. మిసైలీ కంటె ఎంతగానో తేలికైనదనీ అది కారణాంతరం "టాస్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అయన పేర్కొన్నాడు. అమెరికా ఎలాంటి ఇతర బెదిరింపులు చేసినా సోవియట్ యూనియన్ సమర్థంగా ఎదుర్కోగలదనికూడా అయన అన్నారు.

యం. యక్స్ మిసైలీలు తయారు చేయడం కీలక ఆయుధపరిమితి ఒప్పందాలను హెచ్చుగా ఉల్లంఘించడమే నని మార్షల్ ఉస్తినోవ్ వెప్పాడు.

యం. యక్స్‌కు పోటీకి సోవియట్ యూనియన్ తయారుచేయదలచిన మిసైలీగురించి అయన వివరించలేదు. ఇప్పటికే ఈ మిసైలీ తయారీ ప్రయత్నాలు ప్రారంభమైనవని అనే సంగతి అయన వెల్లడించలేదు.

అమెరికాతయారుచేయబోతున్న యం. యక్స్ అండాకార మిసైలీకి ఎదురుగా పోటీ చేస్తారని తెలిపింది.

అనంతపురంజిల్లాలో తెలుగుదేశం అభ్యర్థులు

అనంతపురం జిల్లాలోని యీడిగువ నియోజకవర్గాలలో తెలుగుదేశం యీ క్రింది పేర్కొన్న అభ్యర్థులను నిర్ణయించినట్లు తెలుస్తోంది.

అనంతపురం, శ్రీ డి. జగన్నాథ స్వామి. హిందూపురం — శ్రీ రంగనాయకులు. గ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. కార్తీక బ. నవమి : గురువారం

1982వ సం. డిశంబరు 9 గురువారం, బ. నవమి : వ. 8.09, హస్త : 24.00, వర్జ్యం : వ. 2.46 మొదలు 4.24 వరకు.

1982వ సం. డిశంబరు 10 శుక్రవారం, బ. దశమి : వ. 8.2, హస్త : ఉ. 6.38, వర్జ్యం : వ. 2.57 మొదలు 4.37 వరకు.

ఒడలెయవి మొనరించిన పరభక్షక యత్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. కార్తీక బ. నవమి : గురువారం

బీహారు ప్రెస్‌బిల్లుపై కేంద్రం నిర్ణయం

బీహారు ప్రెస్ బిల్లుని కేంద్రప్రభుత్వంవారు రాష్ట్రప్రభుత్వానికి తిప్పి పంపివేశారు. ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ మిశ్రా తలపెట్టిన ఈ శాసనం దేశం అంతటా ఆందోళనని కలుగచేసింది. అందుచేతనే కావచ్చు కేంద్రంలో అధికారంలో ఉన్నవారు బిల్లుని కొంతయినా మార్చమని డాక్టర్ మిశ్రాకి పంపించారు. ఏ వ్యక్తికయినా తన అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ ఉండటం నిజమయిన ప్రజాస్వామ్యం యొక్క లక్షణం. [ఒక దేశం పేరుతో ప్రజాస్వామ్య రాజ్యం అన్న మాటలు కలిసి ఉన్నంతమాత్రాన అది ప్రజాస్వామ్యం కాగలదనిపించదు. ఇటువంటి ప్రజాస్వామ్య రాజ్యాలలో అధికారంలో ఎవరు ఉంటే వారి అభిప్రాయాల ప్రకటనకి మాత్రమే అవకాశాలు ఉంటాయి. పదవిలో ఉన్నప్పుడు అద్వితీయులుగా కొనియాడబడేవారు పదవిలో లేనప్పుడు అనామకులుగా మారిపోవచ్చు] ఆధునిక ప్రచార సాధనాలలో వార్తాపత్రిక ఒకటి. వీటి స్వాతంత్ర్యానికి భంగం కలిగితే అభిప్రాయ ప్రకటనయొక్క స్వేచ్ఛకి భంగం కలిగించినట్లే. ఈ యదార్థం అధికారంలో ఉన్నవారికి తెలియకుండా ఉండదు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెలువడే పత్రికలమీద లేని ఆంక్షలు బీహారులో మాత్రం ఎందుకు ఉండాలి ? ఈ ప్రశ్నకి నమ్మదగిన సమాధానం చెప్పినప్పుడే డాక్టర్ మిశ్రా విధానాలని గురించి చర్చకయినా వీలుఉండగలదు. అంతదాకా, ఆయన తమ పగలు కొన్ని తీర్చుకొనటానికే "బీహారు ప్రెస్ బిల్"గా వర్ణింపబడుతున్న దానిని తయారు చేసుకున్నారని భావించక తప్పదు. అత్యవసర పరిస్థితి లేదా ఎమర్జెన్సీ విధించినందుకే శ్రీమతి గాంధీ ఎన్నికలలో ఓడిపోయారని అప్పటిలో చెప్పబడేది. ఆమె పార్టీ ఎక్కువ రాష్ట్రాలలో అపజయం పొందినప్పటికి కొన్ని రాష్ట్రాలలో బాగా గెలిచింది. డాక్టర్ మిశ్రా మీద ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఆవేవీ ఆయనకి పెద్ద ఇబ్బంది కలిగిస్తున్నట్లు తోచదు. అసమ్మతి వర్గాల ఒత్తిడికన్నా, అవినీతి ఆరోపణల కన్నా దమననీతి భయంకరమైనది. దానిని అనుసరించేవారు కొందరు పశ్చాత్తాపం చెంది తమ ధోరణి మార్చుకుంటారేమో కాని ఎక్కువమంది ప్రజాభిప్రాయంగా పిలువబడే దానికి మాత్రమే తలవంచవచ్చు. లేదా వారి పయివారు వారిని తొలగించాలి ఇతర రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు మారినా బీహారులో డాక్టర్ మిశ్రా అంత స్థిరంగా ఎలాగ నిలబడగలుగుతున్నారో అర్థంకాదు.

కుంటుపడిన పరిశ్రమలు

1981-82లో "అస్వస్థంగాఉన్న" పరిశ్రమల సంఖ్య 23700 అయిందిట. వీటికోసం బాంకులు రు. 1900 కోట్లు ప్రత్యేకంగా కేటాయించవలసివచ్చిందిట. 1980-81లో 21884 పరిశ్రమలు మాత్రమే కుంటుపడితే వాటికి బాంకుల సహాయం రు 1745 ఉందిట. 1981-82 సంవత్సరంలో 420 కంపెనీలు రు 1413 కోట్లు బాంకులవద అప్పు తీసుకున్నాయనీ, ఇవి చాలాకాలంగా అస్వస్థతగా ఉన్నాయనీ కూడా తెలుస్తోంది. దీనంతటినీపట్టి పరిశ్రమలలో సక్రమంగా నడవని సంస్థలు చాలాఉన్నాయని తెలుసుకొనవచ్చు. అసమర్థత, యంత్రసామగ్రి తగినది లేకపోవటం, విచక్షణలేని విస్తరణ, బయటిపరిస్థితులు పరిశ్రమలో అనారోగ్యాన్ని పెంచుతున్నాయని అందరూ అంగీకరిస్తున్నారు. భారతదేశంలో అస్వస్థతతో బాధపడుతున్న పరిశ్రమలకోసం పారిశ్రామిక పునర్నిర్మాణ సంస్థ లేదా ఇండస్ట్రియల్ రికన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒకటి ఉంది. ఈ సంస్థ వారు అస్వస్థతతో బాధపడుతున్న పరిశ్రమలకి సహాయం చేస్తారు. వారు వెలువరించిన అంకెల ప్రకారం కుంటుపడిన పరిశ్రమలుకల రాష్ట్రాలలో పశ్చిమబెంగాలుది అగ్రస్థానం. 1982 జూన్ నాటికి దేశంలో మొత్తం 156 కుంటుపడిన పరిశ్రమలు ఉంటే వీటిలో 98 పశ్చిమబెంగాలు లో ఉన్నాయి. మొత్తం రు162కోట్లు సహాయంమంజూరుఅయితేపశ్చిమబెంగాలులో వాటికి రు. 124 కోట్లకి కొంచెం తక్కువ లభించింది. పశ్చిమ బెంగాలులో పరిశ్రమలు కొన్నిటిని గురించి అక్కడ అధికారంలో ఉన్నవారే ఆందోళన చెందుతున్నారు. వ్యాపారం అంటే కొంత జూదం తప్పదంటారు కాని అస్వస్థంగా ఉన్న పరిశ్రమలని బాగు చెయ్యాలని ఎవరయినా ప్రయత్నిస్తే వారికి అడ్డంకులు ఉండరాదు. ఈ నష్టాలనన్నిటినీ భరించేది ప్రజలేకాని వేరొకరుకారు.

చేయూత కోరుతున్న చేనేత పరిశ్రమ

మన దేశంలో వ్యవసాయం తరువాత చెప్పుకోదగిన పరిశ్రమ చేనేత పరిశ్రమ దేశంలోని భాగంగా వున్న ఆంధ్రప్రదేశ్‌లో అరు లక్షల చేనేత మగ్గాలపై 36 లక్షల మంది కార్మికులు మనుగడ సాగిస్తున్నారు. చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రెండు కోట్లకు పైబడి ఉంది. మన చేనేత పారిశ్రామికులు చేసిన చేనేత గుడ్డ కేవలం మనదేశంలోనే కాక అమెరికా, యూరప్ ఖండాలలోని 130 దేశాలకు ఎగుమతి అవుతుంది. సాలీనా మూడు కోట్లకు పైబడి ఈ చేనేత ఎగుమతుల వల్ల మనదేశానికి విదేశీమారకద్రవ్యం లభిస్తోంది.

ఈనాడు మనదేశంలో 38 లక్షల 96 వేల చేనుగ్గాలు పనిచేస్తున్నాయి. ఈ మొత్తములో 12 లక్షల మగ్గాలకు పైగా సహకార పరిధిలో 14 వేల ప్రాథమిక చేనేత సహకార సంఘాల పరిధిలో ఉన్నాయి. ఆరవ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమాభివృద్ధికి 120 కోట్లు కేటాయించారు. రు. 32 కోట్లకు పైబడి ఈ పరిశ్రమ అభివృద్ధికి ఈ సంవత్సరంలో ఖర్చు జరుపుతున్న ఈ ప్రాథమిక చేనేత సహకార సంఘాల కార్మికులు సమస్యలు మాత్రం తీరటం లేదు. ప్రయివేట్, సహకార రంగాలలో పనిచేస్తున్న ఈ చేనేత పారిశ్రామికుల కంటే ఈ పరిశ్రమలోని బిల్డింగ్ కార్మికుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది.

రిబేట్ పథకం

ప్రాథమిక చేనేత సహకార సంఘాలు తయారు చేసిన చేనేత గుడ్డపై ప్రభుత్వం కొంత రిబేట్‌కు కొనుగోలు జరిగేలా రిబేట్ పథకాన్ని ప్రారంభించింది కాని ఈ పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి పారిశ్రామికులు ఆశానిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.

రు. 1 లక్ష టర్నోవర్ చేసిన ప్రాథమిక సంఘానికి కూడా రిబేట్ పథకం వర్తింపజేసినపుడే ఈ పరిశ్రమకు సవ్యమయిన న్యాయం చేకూరుతుంది. ప్రస్తుత రిబేట్ పథకం రు. 3 లక్షల టర్నోవర్ సంఘాలకే ఇస్తున్నారు. కోట్ల రూపాయలు ప్రభుత్వ పారిశ్రామికుల ప్రాథమిక సంఘాలకు బకాయి పడటంవలన ఇంచుమించుగా చేనేత పరిశ్రమ స్తంభించిపోయి వేలాది కార్మికుల జీవనోపాధి కోల్పోయి యిబ్బందులకు లోనవుతున్నారు.

తక్షణ సహాయ చర్యలు

ప్రభుత్వం తక్షణమే ఈ చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసిన బాకీలను చెల్లించి పరిశ్రమను ఆదుకోవాలి. అలాగే పరిశ్రమ ప్రోత్సాహానికి ఏర్పాటు చేసిన ఈ రిబేట్ పథకాన్ని రూ 1 లక్ష టర్నోవర్ కలిగిన ప్రాథమిక సంఘాలకు కూడా వర్తింపజేయాలి.

1979 నుండి పీఠి కకుస్థ పరిస్కారాన్ని వాయిదా వేస్తున్న ప్రభుత్వ వెంటనే వీరితో చర్చలు జరిపి జాతీయ సహకారరంగంలో ఎన్నదగిన ఈ చేనేత పరిశ్రమను ఆదుకోవాలి.

— రొంపిచర్ల

శశికాంత్ మూర్తి శారద పార్వతి సావిత్రి కనకాక్షి రాధికాభార్గవి మూర్తి

భీమవరం విద్యార్థుల అభిప్రాయవాణి

(గతసంచిక తరువాయి)

2

బి.ఆర్. శశికాంత్ బి.కా.
మొదటి సం.రం

డొనేషన్లవల్ల కేవలంబబ్బుపువాడు మాత్రం చదువుకోగల్గుతున్నాడనీ, ప్రతిభ కల్గిన విద్యార్థికి అవకాశాలు లేక పోతున్నాయనీ, అందరికీపోటుపుట్టు, కలుగ జేసేస్తే అనలేవరికి ముద్రగట్టాలో తెలియని వారు చదువుకున్న వాళ్లలో వున్నారనీ, ప్రాంతీయ పార్టీల వల్ల సమాజ ప్రయోజనాలుకాపాడబడతాయని పొరుగు రాష్ట్రాన్ని ఉదాహరిస్తూ అర్హులైన విద్యావంతులకి ఉద్యోగాలుకల్పించటానికి మూలధనాన్ని సేకరించి పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్య కొంత వరకూ నిర్మూలించ గల్గుతామనీ, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకి విద్యార్థులు చాలా అవసరమనీ, యీనాటి పరిస్థితుల్ని చూస్తుంటే ప్రతి నాయా పార్టీ పెట్టేయడం వల్ల వాటి జోరు పెరిగిపోతోందని చెప్పారు.

ఎన్. వి. ఆర్.మూర్తి
బి. కామ్ మొదటి సం.రం.

విశ్వ విద్యాలయాలలో ఎన్నికల సంరంభం పుడిక్రిత్ వాతావరణం పుష్టిస్తోందనీ అప్పటి సంఘటనలే తదనంతరం విద్యార్థుల్ని సమ్మెలకు పురికొల్పేలా చేస్తున్నాయనీ, దేశంలో ప్రస్తుతం కామం విచ్చల విడిగా నడిబజారో నగ్నంగా ప్రకటనావ్యత్యం సల్పుతోందనీ కేవలం దాని కారణంగానే అవినీతి అక్రమాలు, అన్యాయాలు పెచ్చరిల్లి పోయాయనీ, కాని వ్యక్తిగతంగా ఎవరికీ వారే అవినీతి పనులు చేయకూడదని ద్రుఢ దీక్షా కంకణధారులైతే కొంత వరకు దీన్ని నిర్మూలించ గలమనీ, ధరలు నిలకడగా వుండాలంటే పన్ను రాబడి అధికంచేసి ఉత్పత్తిని పెంచి వినియోగదారునికి సరసమైన ధరలో పన్ను వుల్ల అంజబేయటానికి మధ్యగల దళారీలను తొలగించడంవల్ల ధరలు నిలకడగా వుండ గలవనీ, నాయకులు తరచూ పార్టీలు మారకుండా ఒకేపార్టీ పాలన గమక దేశమంతా వుండడం జరిగితే భిన్నాభిప్రాయాలకు తావుండదనీ, అసియన్ క్రీడలకు వెచ్చించేది అర్థవని ఖండితంగా చెబుతూ రూపా ఖర్చు గమక పరిశ్రమల స్థాపనకి చేసి పెట్టగలిగితే నిరుద్యోగం కొంత వరకూ నిర్మూలించ గలమని తెలియ చేశారు.

కస్తూర్బా ప్రభుత్వ జూనియర్ కళాశాల వారు :—

ఎన్. శారద, జూనియర్ ఇంటర్.

సాంకేతిక విద్యని ప్రస్తుత పరిస్థితులలో ప్రోత్సహించటం అవసరమనీ, కార్మికుల్ సమ్మెలు మూలంగా కేవలం గీతలో ప్రస్తుత పరిస్థితులు వ్యంగ్యాత్మకంగా చిత్రీకరించబడ తాయనీ, విద్యార్థులపై రాజకీయ ప్రభావం చాలా ఎక్కువగా వుందనీ, అభిమాన రచయిత్రి యుద్ధసమయాలలో మాత్రమే అనీ, ముందు రాబోయే భవిష్యత్‌కి బంగారు బాట వేసుకోవడానికి లనీ.యింకా తన భవిష్యత్‌గురించి ఏమీ ఆలోచించుకోలేదని తెలియ పరచారు.

ఆర్ వి. కామాక్షి, జూనియర్ ఇంటర్

ప్రస్తుత యువతపై సినిమాల ప్రభావం చాలా అధికంగా వుందనీ. వయోజన విద్యా విధానం మహాలాంగావిరక్త రాస్యతని కొంతవరకు రూపుమాపవచ్చనీ. లోపేక్ష్ వసూలు చేయటం మంచిది కాదనీ. ఆత్మశాంతి లేక గృహిణులుఆత్మహత్యలకిపాల్పడుతున్నారన్నారు.

కె. రాధికా భార్గవి, జూనియర్ ఇంటర్.

విద్యా విధానం లోప భూయిష్టంగావుందనీ, చదువు చెప్పటంలో నూ పరీక్షలు నడపటం లోనూవిద్యార్థులుచదవటంలోనూచాలాలోపాలు ఉన్నాయి. పరకట్టుగా చాలా కాలంనుంచి అవాచారమై నాకొనసాగుతూనే వస్తున్నదనీ,వివాహం తర్వాత ఆ ఇద్దరి అభిప్రాయాలు ఒకటైతే, అది ఆదర్శవంతత మవుతుందనీ, సాహితీప్రవేశం ఏమీ లేదని చెప్పారు.

పి. జె. వి. ఎస్.ఎస్. మూర్తి, సీనియర్ ఇంటర్ :

ప్రస్తుత రాజకీయాలు చిరిగిపోయి తిప్పేసిన చొక్కాల్లా తయారయ్యాయనీ తరుచూ ముఖ్యమంత్రుల్ని మార్చటం వల్ల ప్రజల అభిమానం తగ్గిపోతోందనీ, అందువల్ల వారి పాలన ఎక్కువకాలంసేపు కొనసాగదనీ,చెబుతూ విద్యార్థులలో క్రమశిక్షణ అలవడటానికి ఉపాధ్యాయులు తమకి తాముగా వాళ్ళకి చెప్పటంలో వుంటుందనీ వున్నకాలు చూసి పరీక్షలు రాసే పద్ధతివల్లవిద్యా విధానం నురింత తేలిగ్గా తయారవగలదనీ వివరిస్తూ జీవితంలో స్థిరపడిన తర్వాత నేర్చుకున్న చదువుని మరలకరికి చెప్పాలనుందని అన్నారు.

కె. పార్వతి, జూనియర్ ఇంటర్.

విద్యార్థులకి పాఠాల విషయంలో లెక్చరర్లు క్రమం తీసుకుని విద్యార్థులకున్న భయసందేహాలను పోగొట్టగలిగే విధంగా విద్యా బోధనచేస్తే క్రమం తప్పకుండా విద్యార్థులు కళాశాలలో హాజరు కాగలరనీ, విద్యార్థిసంఘాలు విద్యార్థుల ప్రయోజనాల్ని కాపాడటంలో కొంత వరకు కృత కృత్యమవుతున్నాయనీ, కాని కొన్ని విద్యార్థి సంఘాలు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయనీ, సమాజ సేవలో ప్రతివారూ తప్పని సరిగా పాల్గొనాలనీ, ఆసియా క్రీడలకి వెచ్చించే ఖర్చు పరీక్షలకు సిద్ధవనికి ఉపయోగించినట్లయితే సబబుగా వుండేదనీ, మూఢ నమ్మకాలతో కాకుండా అతీతమైన అదృశ్య శక్తిగా భగవంతునికై తన అభిప్రాయం తెలిపుచ్చారు.

యు. సావిత్రి, జూనియర్ ఇంటర్.

ప్రస్తుతం యువతరం చెడ్డ దోవలో పయనిస్తోందనీ. పొరుగుదేశాలతో సంబంధాలు పవిహితం వుండాలనీ. రాష్ట్రాలు స్వయం పోషకాలు కావాలంటే ముందుగా వనరుల్ని సక్రమంగా వినియోగించుకోగలగాలనీ. ఇంకా తన భవిష్యత్‌గురించి ఏమీ ఆలోచించుకోలేదని తెలియ పరచారు.

ఆర్ వి. కామాక్షి, జూనియర్ ఇంటర్

ప్రస్తుత యువతపై సినిమాల ప్రభావం

యుద్ధకాండ

మూసిజోల పద్మనాభస్వామి

27 వ సర్గ

షష్టిర్గిరి సహస్రాణాం
రమ్యాః కాంచన పర్వతాః 38
శేషాం స్తు మధ్యే గిరివరః
త్వమివానఘ ! రక్షసాం
తత్ర శైలే పిలాశ్శ్వేతాః
తామ్రాస్యా మధుపింగళాః 39
నివసంతి త్యుత్తమగిరౌ
తీక్ష్ణదంష్ట్రా నఖాయుధాః
సింహాఇవ దురుత్సాహాః
వ్యాఘ్రాఇవ దురాసదాః 40
సర్వేవై శ్వానర సమాః
జ్వలితాశీ విషోపమాః
సుదీర్ఘపృష్ఠా లాంగూలాః
మత్తమాతంగ సన్నిభాః 41
మహాపర్వత సంకాశాః
మహామేఘాత సన్నిభాః
వృత్తపింగళ రోమాణః
భీమభీమ గతిస్వరాః 42
మర్దయంతీవ తేసర్వే
తద్గిరిం కాంచన సమీక్ష్యతే

పర్వతం ఉత్తమోత్తమం ఒకటిఉంది. అక్కడఉండేవానరులువారంతా.రాజా! చూస్తున్నావా ? వారిని గురించి నువుండు చెప్పి తదువరి వారినాయకుణ్ణి చెప్తాను విను. ఆ వానరులందరూ బంగారుకొండలో తమ నాయకుడికి సాటి. వారి దంతాలు రంపాలు. గోళ్లు గొడ్డళ్లు, నాలుగేసి పెద్దకోరపళ్లతో అత్యంగా సింహాల్లాగా ఉంటాయి. పెద్దపులుల్లాగా క్రూరస్వభావులు భగభగమండుతున్న అగ్నిలాగా. విసవు పెగలు పుట్టించే కృష్ణసర్పాల్లాగా, మత్తగజాలనుబోలి, విండుగాకొండల్లాగా, కాదుపేఘాల రంగుతోఉన్న ఆ వానరులు ఎంత ఎత్తుగాఉన్నారోచూడు. వాళ్ల నడకలూ, అరుపులూ, గుండెలను పిండుతూ ఉంటాయి. కొందరు తెలుపు, కొందరు కపిలవన్నెవారు కొందరు ఎర్ర మూతులవారు కొందరు తేనెపూసి నట్టుంటారు. వాళ్ల కళ్లు అలాగే గుండ్రంగా, పచ్చగా, గోధుమరంగుగా ఎర్రగా. ఎమిటో వింతవింతకళ్లవారా వానరవీరులంతా. చూడు ఎలా ఏగుడుతున్నారో లంకను చూస్తూ. సైలంపే దాలు లంకని మద్దనేపేయాలని వాళ్ల ఉదుకు.

[సశేషం]

దినఫలం

9-12-1982 గురువారం
శక సం 1904 మార్గశీర్షం-18

• మేషం : స్థానికంగా మీకు పేరు ప్రతిష్ఠలు అతిశయింపగలవు. సజ్జన సహవాసం సేకారే అవకాశమున్నది. మిత్రుల మూలాన లాభదాయక దినం.

• వృషభం : అన్ని రంగాలలో అనుకూల వార్తలు వింటారు. ఆప్రయత్న ధనలబ్ధికి అవకాశమున్నది. దూర బంధువుల నుండి అనుకూల వార్తలు వింటారు.

• మిథునం : మాటకు ఎదురులేకుండా లాభ ప్రదాయకంగా, పేరు ప్రతిష్ఠలు అభివృద్ధినందగలవు. అదాయంలో ఏ మాత్రం లోపం కనిపించదు.

• కర్కాటకం : వ్యాపారంలో చికాకులు ఏర్పడకుండా చూచుకోవాలి. వ్యవహారంలో విజయం సంభవం. అధికారుల మూలన జరుగవలసిన పనులు వెరవేరుతాయి.

• సింహం : మీ ప్రతిభ రాణించగల దినం బంధువులో మిత్రులో. పరిచితులో. ఒకానొక విషయంలో సహాయ పడనున్నారు

• కన్య : రాజకీయంగా కొందరకు, సాంఘిక రంగంలో కొందరకు, వస్తు వాహన పేకరణకు కొందరకు అనుకూల దినం. ఆరోగ్య లోపంలేదు.

• తుల : మిత్రో వ్యాపారంలోనో, ఒకానొక వ్యవహారంలోనో పోటీ పడే వారున్నారు. ఏ వ్యవహారమయినా నిబ్బరంగా సాధించుకోండి.

• వృశ్చికం : సులభంగా ఒకానొక వ్యవహారం నెరవేరగల దినం. పోయిన ప్రతిదీటా మీకు లాభించే మార్గం ఉంది. మిత్ర సహకారానికి, రాజకీయంగా మేలుకు అస్కారమున్నది.

• ధనుస్సు : రోజా యింతేనా ! అని అనుకోవద్దు. ఉత్తమ ఫలదాయక దినం ముఖ్య వివరాలు తెలియజేస్తూ ఉత్తరాలు వస్తాయి.

• మకరం : అధికారుల మూలాన జరుగదగిన వ్యవహారాలున్నా, అదాయం రావలసి యున్నా, అప్పులు వసూలు కావలసినన్నా, అనుకూల దినమే.

• కుంభం : ఉద్యోగంలో, వ్యాపారంలో మీకు బాగా అనుకూలదినమే. మీ సొంత వ్యవహారాల్లో విజయమే. రాజకీయంగా అనుకూలమే గ్రహించండి.

• మీనం : సుఖాంతులకు, అదాయానికి అవసరాలు తీరుటకు, వాహన ప్రాప్తి, రాజకీయంగా మేలు కొందరకు సంప్రాప్తించుటకు ఉత్తమ దినమే.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

తేళులు

బోనసు

ఆర్యా! ఇటీవల తంతి-తపాలా శాఖ ఉద్యోగులకు బోనసు సంపజీ చేసినది. కానీ ఈ బోనసు సంపజీలో ఎక్స్ట్రా డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు మాత్రము తీరని అన్యాయం జరిగింది ఇ. డి. ఉద్యోగులకు, డిపార్టుమెంటల్ ఉద్యోగులకు వచిగంటల నిష్పత్తి 5 8లో ఉండగా బోనసు మాత్రము 5 50 నిష్పత్తిలో ఉన్నది. తంతి-తపాలాశాఖలో దాదాపు రెండులక్షల తొంబదివేల మంది ఇ. డి ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాలలో గణనీయమైన సేవ చేస్తుండగా వీరిపట్ల ప్రభుత్వము చిన్న చూపుతోను, పక్షపాత ధోరణితోను వ్యవహరిస్తున్నది. ఇ డి. ఉద్యోగులకు రు. 75/ లు బోనసుగా ప్రకటించిన ప్రభుత్వము ఇ. డి ఉద్యోగులకు కేవలము రు 54-30 పైసలు మాత్రమే చెల్లించినది అదే డిపార్టుమెంటల్ ఉద్యోగులకు కలిసిన బోనసు రు. 550/ వరకు చెల్లించుట జరిగినది

ఈ సంవత్సరము ప్రారంభము నుండి సుమారు ఎనిమిది డి ఎలను ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన ప్రభుత్వము ఇ. డి. ఉద్యోగులకు మాత్రము మొండిచెయ్యి చూపించినది

ఒకే క్రమశిక్షణా నిబంధనలకు లోబడి అదే సర్వీసు నిబంధనలకు కట్టుబడి పనిచేస్తున్న ఇ. డి ఉద్యోగులను "కట్టు బానిస"లుగాను వెట్టి చాకిరీవాళ్లుగాను పరిగణించి వారికి అన్యాయం చేయడం ప్రభుత్వము అనుసరించుచున్న పెట్టుబడిదారీ విధానాన్ని సూచిస్తున్నది. ఇది అన్యాయం మాత్రమే కాదు. దారుణం. అమానుషం.

— టి జయగోపాల్, చెందులూరు (వ. గో.)

సర్వమత సమానత్వము

ఆర్యా కనకదుర్గమ్మవార్ల దసరా మహోత్సవములు సందర్భముగా ఈ సంవత్సరముకూడా విజయవాడలోని శ్రీ కాశేశ్వరరావు మార్కెట్టు ఉత్సవ కమిటీవారు అతిథి భవనము పండుగ జరిపించినారు వీరి రోజున అనగా ది 27-10-82వ తేదీ రాత్రి జరిపిన వారి వుత్సవ పూరేగింపులో శక్తి అవతారము, శ్రీకృష్ణార్జునులు,శివపార్వతులు, ఏకలవ్యుడు మున్నగు బండ్లకోపాటు "శ్రీ ఏసుక్రీస్తు శిలువ కొరకు" బండి కూడా ఉత్సవ ఊరేగింపులో ప్రదర్శించుట హిందువుల సర్వమత సమానత్వము, యితర మతముల ఎడవారి ఔదార్యము తెలుపుచున్నది.

—ఎస్. అంజనేయులు, వాసవి మార్కెట్టు విజయవాడ-1

"మరచిపోయారా ?"

ఆర్యా. రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు "శాస్త్రీయ వేతన విధానం" అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. "అర్హత కలవారికి అర్హత కలిగిన స్కేలు ఇచ్చుట" శాస్త్రీయ వేతన విధానము మూలసూత్రం. ఈ విషయాన్ని ఇటు సర్వీసు సంఘాలు అటు ప్రభుత్వం గూడా గుర్తించడం హర్షించదగిన విషయం. దీనికి అనుగుణంగానే ఇటీవల ఫ్యాప్టో "ఒకటవ గ్రేడు అర్హత కలిగి రెండవ గ్రేడు స్కేలులో పనిచేస్తున్న భాషాపండితులకు ఒకటవ గ్రేడు స్కేలు" ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. ప్రభుత్వం గూడా అందుకు ఒప్పుకున్నది. ఐతే బి యిడి అర్హత ఉండి పెకండరీ, హయ్యరుగ్రేడు స్కేలులో పనిచేస్తున్న బి యిడి, స్కేలు ఇవ్వటం న్యాయం కాదా? ఫ్యాప్టో ఈ విషయంలో ఎంతవరకూ కృషిచేసింది, ఈ ఇన్ సర్వీసు టీచర్ల విషయంలో ఫ్యాప్టో "అశాస్త్రీయ దృక్పథం అవలంబించింది కాబట్టి బి.యిడి.టీచర్లకు బి యిడి స్కేలు ఇవ్వాలి

పోతే వీరిలో 15 మొదలు 20సంవత్సరాల సర్వీసు కలిగిన వారుకూడా ఉన్నారు ఇకవీరి రిటైర్‌మెంటు అట్టే కాలంలేదు. అందువల్ల 10 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన ఇన్ సర్వీసు బి.యిడి. టీచర్లకు 1 4.81 నుండి 750-1800ల స్కేలు వర్తింపజేయాలి. అలా జరిగితే వీరి సర్వీసుకు బ్రాకెట్ లభిస్తుంది. 15 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన ఇన్ సర్వీసు బి.యిడి. టీచర్లకు 750-1800ల స్కేలు ఇచ్చుట బి.యిడి అర్హత కలిగిన ఉపాధ్యాయులకు వెంటనే బి.యిడి స్కేలు యిచ్చుట అనేది శాస్త్రీయ విధానం.

పి. జగన్‌మోహన్‌రావు, చందర్లపాడు, నందిగామ [illegible] (కృష్ణా)

క్రోధి

[illegible] నుండి సికింద్రాబాదు వెళ్ళే సంఖ్య 124 అప్ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ రైలు వివరం తెలుపుట ఏమనగా ఈరైలు న్యూఢిల్లీ నుండి మధ్యాహ్నం 2.10 బయలుదేరి తెల్లవారు ఉ 5 గంటకు 'నాగపూరు' స్టేషన్ చేరుతుంది సరియైన సమయానికి వస్తేనేరే ఈ రైలులోని న్యూఢిల్లీ నుండి నాగపూరు బోగీయందు రిజర్వు చేసిన స్లీపర్ సంఖ్య 88 అయితే వీరి ఎగ్గరా రిజర్వేషన్ వారి రాత్రి స్లీపర్‌కు 10/— వసూలు చేసెదరు మరియు నాగపూరు నుండి సికింద్రాబాదు అదే బోగీలోని బెర్తులే ఇస్తారు. ఉ. 6-15 నుండి 6-00 వరకే స్లీపర్ వారి 10/—ప్రతి టికెట్‌కూ వసూలు చేస్తారు. అయ్యా ! కేవలం 45 నిముషాలు బెర్తుకే పదిరూపాయలు చాలా ఎక్కువ అనగా ఒక్క బెర్తు సా 6నుండి ఉ. 6 వరకూ 20/— వసూలు అవుతుంది. కావున నాగపూరు నుండిసికింద్రాబాదుప్రయాణీకుల సౌకర్యార్థం దయచేసి "సీటు" చార్జీ మాత్రమే తీసుకొనగలరని రైల్వే అధికారులను కోరుతున్నాను.

పొగుల శ్రీనివాస్, ఎమ్. జి, బ్రదర్స్ నెం.10, సేవానదన్ బిల్డింగ్, సెంట్రల్ ఎవెన్యూ రోడ్, నాగపూర్ 440001.

అం. ప్ర. — కేరళ

ఆర్యా ప్రతిపక్షాలు తెలుగుదేశం వారు బేరాలు చేసే తీరు చూస్తూ ఉంటే కేరళ పరిస్థితి ఇక్కడా ఏర్పడుతుందా ?" అనిపిస్తుంది.

వ. బెంగాలులో కమ్యూనిస్టులు తమంతట తామే ప్రభుత్వాన్ని నెలకొల్పుతున్నారు. కాని ప్రాంతీయ పార్టీలకి దూరం కావటం లేదే ?

చింత సీతారామశాస్త్రి, రామచంద్రాపురం, (తూ.గో.)

తుఫాను

ఆర్యా. తుఫాను వస్తే ఎక్కువగా బాధపడేది మత్స్యకారులే. అందుచేత వారికి తీరంమీద తుఫాను కాలంలో ఉండేందుకు నివాసాలు ఏర్పాటు చెయ్యాలి.

ఎమ్. మంగరాజు, 22-28-22, కంచర్ల వీధి విశాఖపట్నం -530001.

పరిచయం

శ్రీ ఆరిపాక సుబ్బారావు

వీరబ్రహ్మంగారి మహిమలు, కాలజ్ఞాన తత్వాలు, ఆయనను గురించి ప్రజలలో విరివిగాప్రచారం చేయుటకు నడుముకట్టిన యువ కిశోరము, ది కె. సి. పి. లిమిటెడ్ ఉద్యోగారు పంచదార మిల్లులో సూపర్ వైజర్ డ్రాఫ్టుమన్‌గా పనిచేయుచున్న శ్రీ ఆరిపాక సుబ్బారావు. శ్రీ సుబ్బారావు గుంటూరు జిల్లా రేపల్లె పట్టణంలో జతిపేద్వర్ణశిల్పి శ్రీ నాగభూషణం, సీతారామమ్మ దంపతులకుది10.7.1938వ జన్మించి, రేపల్లెలో ప్రాథమిక,హైస్కూలు విద్య, బందరు జాతీయ కళాశాలయందు ఇండస్ట్రియల్‌స్కూలునందు (డి. ఐ. జి. టి.) పథకం క్రిందడ్రాఫ్టుమన్‌మెకానికల్‌గా సాంకేతిక శిక్షణ పొంది శ్రీ సర్వారాయ షుగర్స్ నెల్లూరులో డ్రాఫ్టుమన్‌గాను లిమిటెడ్,పంచదార ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్ డ్రాఫ్టుమన్‌గా పనిచేయుచూ వారికి గల సాంకేతిక పరిజ్ఞానంతో సూచనలిచ్చి భద్రతా దినోత్సవములలో క్యాష్ అవార్డు లనుపొందుటయే గాక శిల్ప, సాహిత్య కళలందు అభినివేశం కల్గి అనేక సమస్యలను ప్రతిబింబిస్తూ బ్రహ్మంగారి తపాలా బిళ్ల విడుదల. అస్థావ శిల్ప చియాపుకం, శిల్ప అకాడమిఏర్పాటుని రేడియో లైసెన్సు రద్దు, కాలజ్ఞాన ధర్మ కాది లేఖలు, స్వర్ణ శిల్ప దర్శనం, మొదలు ఒక జాతి పిదప నానాజాతి, కాలజ్ఞానతత్వ ప్రచారం మొదలయిన వ్యాసములు వీరు వ్రాయగా ప్రముఖ దినపత్రికలు ద్వారా ప్రచురించగా ప్రభుత్వంవారు వారి విజ్ఞప్తులను గమనించి కొన్నింటికి సాదరముగా సమాధానము లు తెలిపారు.

వీరి విరామసమయం అంతా శ్రీ బ్రహ్మంగారి సేవలోనే గడుపుతూన్నారు.

—పులి శ్రీరంగారావు

కొత్తప్రభుత్వం ఏం చేయాలి?

రూ. 25/ లు పారితోషికం పొందినవ్యాసం

అవినీతి పిశాచాన్ని నిర్మూలించాలి

కొత్తప్రభుత్వం ఏర్పడబోతున్నదంటే సామాన్యప్రజలు ఊపారైనా తమ స్థితిగతులు మెరుగుపడతాయనే ఆశాభావంతో ఎదురుచూడటం అలవాటే. నిరాశగా మిగిలిపోవడం జరుగుతూవస్తున్నది. సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవర్గాల పురోగతికి కొత్తప్రభుత్వం ముఖ్యంగా కృషి చేయాలి. పల్లెసీమల పురోభివృద్ధికి విద్దేశ్యపూర్వక ప్రణాళికలు రూపొందించి వాటిని సక్రమంగా అమలుపరచాలి. రాష్ట్రంలో నిరుద్యోగసమస్యను రూపుమాపడానికి ఎన్నోపరిశ్రమలు నెలకొల్పాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యప్రజలను "దోపిడీ"చేస్తున్న "లంచం"అనే అవినీతిపిశాచాన్ని సమూలంగా నిర్మూలించాలి. నానాటికి పెరిగిపోతున్న ధరలను అదుపులోపెట్టటానికి కఠినమైనచర్యలు తీసుకోవాలి. కల్తీవ్యాపారము. చీకటివ్యాపారములాంటి దుష్టశక్తులను అంతమొందించాలి. పైపై నానాటికి మితిమీరిపోతున్న అత్యాచారాలకు పరిష్కారమార్గాన్ని రూపొందించాలి. ఇవన్నీ సామాన్యప్రజానీకం కొత్తప్రభుత్వంనుండి ఆశిస్తున్నచర్యలు. ఇవేమీ గొంతెమ్మ కోరికలు కావుగదా.

—కుమారి పి మల్లీశ్వరి,
శ్రీ హరికోట.

కూపన్

కొత్త ప్రభుత్వం ఏం చెయ్యాలి?

పంపిన వారి పేరు.....

చిరునామా.....

ఊరు.....

తాలూకా జిల్లా..... పిన్.....

రూపాయిన్నర ఇచ్చి బృహన్నలపాత్ర కొన్న అల్లు రామలింగయ్య

సినీ పోషకుల్లో శ్రీ అల్లు రామలింగయ్య 30 సంవత్సరాల నుంచి సినిమాల్లో నటిస్తున్నాడు. ఇప్పటికి 570 చిత్రాలలో నటించాడు. తాను 30 సంవత్సరాల క్రిందట సినిమాల్లో ప్రవేశమంగా ఎలా చేరినది విశాఖపట్నంలో యిటీవల జరిగిన ఒక సభలో వివరించి అందరినీ నవ్వించాడు.

శ్రీ అల్లూ చెప్పిన కథ : 30 సంవత్సరాల క్రిందట సినిమాల్లో నటిద్దాం అని అభిలాష కలిగింది. ఒక పౌరాణిక సినిమాలో బృహన్నల పాత్ర ఖాళీగా ఉంది. ఆ పాత్రతో నన్ను బుక్ చేయమని ప్రొడ్యూసర్లను అనలు వాళ్లు అంగీకరించలేదు. ఒక మధ్యవర్తి ద్వారా ప్రయత్నించాను. బృహన్నల పాత్ర నాకు ఇవ్వడానికి నన్ను రు. 5 లు అడిగారు. అంత యిచ్చుకోలేనని ప్రొడ్యూసర్‌తో రు. 3 లు అతనికి ఈయడానికి నాకు బృహన్నలపాత్ర ఈయడానికి ఒప్పందం కుదిరింది. ఆ మొత్తంకూడా వారంరోజులు తీయాక చెల్లించడానికి ఒప్పందం కుదిరింది. అయితే ఆ పాత్ర నటించిన వారం రోజులు అయినాఒప్పందం చేసుకున్న మూడు రూపాయలూ అతనికి ఈయలేకపోయాను. కనుక కనపడకుండా తప్పించుకుతిరగడం ప్రారంభించాను. ఒక రోజు ఆ వ్యక్తి అనూహ్యంగా నన్ను రోడ్డు మీద ఆపి చొక్కా పిట్టు పట్టుకున్నాడు. రోడ్డుమీద జనం మట్టూ మూగారు. మూడు రూపాయల బాకీ గురించి అందరికీ అతను చెప్పాడు. ఆపుడు నా దగ్గర రూపాయిన్నరే ఉంది. పెద్దమనుషులు మా ఇద్దరిని విడదీసి, మధ్యవర్తుల పరిష్కారం చేశారు. మధ్యవర్తుల పరిష్కారం ప్రకారం కేబులో ఉన్న రూపాయిన్నర అతనికి చెల్లించడానికి, నన్ను పూర్తిగా వదలి పెట్టడానికి ఒప్పంద అయింది. ఆ విధంగా నా మొదటి సినిమాప్రవేశం అయింది అని శ్రీ అల్లు రామలింగయ్య చెప్పారు.

విశాఖలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (మువాలాసేటు బ్రాంచి) ఉద్యోగుల సంఘంవారు విశాఖపట్నంలో షూటింగ్ చేస్తున్న "అభిలాష" చిత్రం యూనిట్ వారిని ఆప్పర హోటల్‌లో సభ జరిపి సత్కరించారు. ఈ సత్కార సభకు అభిలాష దర్శకుడు శ్రీ కోదండ రామిరెడ్డి, పవర్ దర్శకుడు శ్రీ చక్రవర్తి, కథా రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్, నట్టి చిరంజీవి, రాధిక, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు పాల్గొన్నారు. శ్రీ అట్లా శ్రీరాములు (ఆంధ్ర విశ్వవిద్యాలయం) సభకు అధ్యక్షత వహించారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ వి.సి.హెచ్. ప్రసాద్ స్వాగతం పలికారు. శ్రీ పి. ఆర్. కె. ప్రసాద్ వక్తలని అభినందించారు. శ్రీ కుమార్ వందన సమర్పణ గావించారు.

– (మా విశాఖ ప్రతినిధి)

ఒకేసారిరెండుసినిమాల్లో

శ్రీ బాపు దర్శకత్వం వహించిన "సాక్షి" "బంగారు చిమ్నుక" తెలుగు చిత్రాలను కుదించి, ఒకే సినిమాగా విజయశ్రీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ వారు త్వరలో విడుదల చేయనున్నారు.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఒకసారి విడుదలయిన రెండు చిత్రాలను కుదించి, ఒకే సినిమాగా విడుదల చేయడం ఇదే ప్రథమం.

నందన ఫిలిమ్స్ పతాకంపై నిర్మాణమై 1967లో విడుదలయిన "సాక్షి" చిత్రంలో కృష్ణ, విజయనిర్మల, రామన్నపంతులు, జగ్గారావు ప్రధాన పాత్రలు ధరించారు. ఈ చిత్రం కేవలం 18 రోజులలోనే పూర్తి ఔట్ డోర్‌లో నిర్మించారు.

కాగా, శ్రీ గనేశ్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించిన "బంగారు చిమ్నుక" 1968లో విడుదలయింది. చంద్రమోహన్, విజయనిర్మల, శాంతకుమారి, రామన్నపంతులు ప్రధాన పాత్రలు ధరించారు. ప్రస్తుతం కుదింపు జరిగిన ఈ రెండుచిత్రాల ప్రదర్శన కాలం రెండుగంటల నలభై అయిదునిమిషాలు.

దిక్కులేని బాలలకు డాన్‌బాస్కో

కార్పెంటరీ శిక్షణా విభాగం — ప్రింటింగ్ శిక్షణా విభాగం

నిరుపేదలు, అనాథులయిన దిక్కులేని బాలలను చేరదీసి అక్కున కొని, సాంకేతికమైన శిక్షణ యిచ్చి జీవితంలో స్థిరపడే విధంగా చేయడానికై గుంటూరు బిషప్ 1947 లో సెయింట్ మైఖేల్ పారిశ్రామిక పాఠశాలను స్థాపించారు. 13.18 సంవత్సరాల మధ్య బాలలను చేరదీసి, వారికి ఉచిత వసతి భోజన సౌకర్యాలు కలుగచేస్తూ వృత్తిపరమైన శిక్షణ యిస్తున్నారు. నైతిక, ధార్మికమయిన ప్రవృత్తిని గూడా అలరిస్తారు. 1979లో డాన్‌బాస్కో సాంకేతిక పాఠశాలగా రూపాంతరం చెంది సెయింట్‌డాన్ బాస్కో ప్రారంభించిన ఉద్యమంలో భాగస్వామ్యమయింది.

1841లో ఇటలీలో సెయింట్ డాన్ బాస్కో విశిష్టమయిన విద్యావిధానాన్ని ప్రారంభించారు. అస్పూర్తితో నేడు ప్రపంచ వ్యాప్తంగా డాన్‌బాస్కో పాఠశాలలు నడుస్తున్నాయి. మన దేశంలో. 1922లో షిల్లాంగ్‌లో మొదటి పాఠశాల ప్రారంభించారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలోనే 9 విద్యాసంస్థలు నడుస్తున్నాయి.

మచ్చుకుతకలక్ష్యాలు

డాన్‌బాస్కో విద్యావిధానం మౌళిక లక్షణాలు వివేకము దయార్ద్రత, ధార్మికతగా పేర్కొనవచ్చును. ప్రతివిద్యార్థీ ఒక వివేకవంతుడవి, అతనిలోని వివేకాన్ని గుర్తించి పదును పెట్టడం అవశ్యమని భావిస్తారు. విద్యార్థులు ప్రేమించే విషయాలను అధ్యాపకులూ ప్రేమించాలని, అప్పుడు వారూ మనం ప్రేమించే వాటిని ప్రేమిస్తారని విశ్వసిస్తారు. విద్యార్థులను ఎట్టి పరిస్థితులలో 'కొట్ట' రాదని, దయార్ద్రత అపరిమితమని అంటారు. మనిషి మదిలో దైవ స్వరూపం లేనిదే శాశ్వతమైన విద్య గడవదని సాధ్యంకాదంటారు.

మంచి పౌరునిగా రూపొందాలంటే దైవంయందు విశ్వాసం అత్యవసరం. నైతిక విలువల బోధనగూడ పీఠిక పాఠ్య ప్రణాళికలో అంతర్భాగం.

గుంటూరులోని విద్యానగర్‌లో విశాలమైన ప్రాంగణంలో ఉన్న పీఠిక సాంకేతిక పాఠశాలలో ప్రస్తుతం 95 మంది విద్యార్థులయున్నారు. వారిలో 55 మంది కార్పెంటరీ 23 మంది ప్రింటింగ్, 17 మంది మోటారు మెకానిజం అభ్యసిస్తున్నారు. 1947లో ప్రారంభించిన కార్పెంటరీ 5 సంవత్సరముల కోర్సుకాగా, ప్రింటింగ్ 3 సంవత్సరముల కోర్సు. ఇటీవలనే ప్రారంభించిన మోటారు మెకానిజం గూడా 3 సంవత్సరాల కోర్సు. విద్యార్థులలో చాలాభాగం గుంటూరు జిల్లాలోని వారేనని ప్రిన్సిపాల్‌ఫాదర్ బాల స్వామి చెప్పారు. తమది క్రైస్తవ సంస్థ అయినప్పటికీ ఇతర మతస్థులకు చెందిన విద్యార్థులు గూడా యున్నారని నిర్వహకులు తెలిపారు.

1941 నుండీ తమ పాఠశాలలో శిక్షణ పొందిన వారికి ఇస్తున్న సర్టిఫికట్లపై రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖాధికారి గూడా సంతకం చేస్తూండేవారు. దాంతో విద్యార్థులకు ఉద్యోగాన్వేషణ సులభమయ్యేదిది. కాని గత సంవత్సరం సెప్టెంబర్‌లో ఆ విధంగా ప్రభుత్వ అధికారి సంతకం చేయడం ఆపేస్తున్నామన్నారు పరీక్షలను ప్రభుత్వం గాక. పాఠశాలలో నిర్వహిస్తున్నందున ఈ మార్పు చేస్తున్నామన్నారు. దీని వల్లన రాష్ట్రంలోని 66 ప్రయివేటు సాంకేతిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నష్టం కల్గుతున్నదని డాన్ బాస్కో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

— చలసాని నరేంద్ర

మోడంపల్లెలో పట్టుపరిశ్రమ భవనాలకు శంకుస్థాపన

గిద్దలూరు, డిసెంబరు 8: ఈ సమీపం లోని మోడంపల్లె గ్రామం వద్ద 10 ఎకరముల స్థలములో పట్టు పరిశ్రమ భవనాల నమూనాయానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డా. కె. ఎస్. రాజశేఖరరెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. ఇందులో గుడ్డ ఉత్పత్తి భవనానికి రు. 1.75 లక్షలు రేరింగు సెంటరు భవనానికి రు.1.50 లక్షలు,కంచె వేయుటకు రు. 50,000 లు ఖర్చు కాగలదని అంచనా. పట్టు పరిశ్రమ అభివృద్ధి చేయుట వలన రైతుల ఆర్థికాభివృద్ధి కూడచేసుకొనవచ్చునని మంత్రి అన్నారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామలింగారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ గిద్దలూరులో జిల్లాపరిషత్ విశాంతి భవనము నిర్మాణము చేపట్టగలమని చెప్పారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ కందుల ఒబులరెడ్డిగారు మాట్లాడుతూ పట్టుకాయల విక్రయించుకొనుటకు బెంగుళూరుకు యిక్కడ నుంచి ఆర్. టి. సి.బస్సు సౌకర్యము కల్పించగలనని హామీ ఇచ్చారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎం. పీరారెడ్డి స్వాగతం పలుకుతూ ఈ సమితి ప్రాంతంలకి ప్రాథమిక పాటశాల భవన నిర్మాణములు మంజూరు చేయాలని, రాబోవు 5 సంవత్సరములలో అన్ని పాటశాలలకు భవనాలు ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేసినారు.

గిద్దలూరులకి ఒక వికలాంగులకు మూడు చక్రాల సైకిలు మంత్రి అందచేసినారు.

దద్దవాడకు విద్యుత్తు

గిద్దలూరుకు 8 కిలోమీటర్లలో వున్న దద్దవాడ గ్రామంలో విద్యుత్ సరఫరా కార్యక్రమానికి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. రాఘవలింగారెడ్డి ప్రారంభోత్సవం గావించారు. సభలో విద్యామంత్రి డా. కె. ఎస్. రాజశేఖరరెడ్డి రైతులు విద్యుచ్ఛక్తిని ఉపయోగించి అధికాభివృద్ధి సాధించాలని కోరారు. సమితి అధ్యక్షులు శ్రీఏం. పీరారెడ్డి స్వాగతం పలికారు. ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ కందుల ఒబులరెడ్డి, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ముసలారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యం అమ్మకం

గిద్దలూరు తాలూకా తహసీలుదారు శ్రీ జి. ఎస్. కె. గాంధి గిద్దలూరు మార్కెట్‌బజారులో సబ్సిడీ బియ్యం అమ్మకాన్ని ప్రారంభిస్తూ పట్టణములకిని సి. డి. చక్కర కార్డులు గల వారు ప్రతి కార్డునకు నెలకొకసారి 4 కేజీల బియ్యం తీసుకోవచ్చునన్నారు. గిద్దలూరు సర్పంచ్ శ్రీ డి. రంగస్వామిరెడ్డి యీవిషయం గురించివివరిస్తూ ప్రచారము చేసి,అందరికితెలుపవలసినదిగా కోరారు. రెవిన్యూ ఇన్స్పెక్టరు శ్రీ ఎస్. ఎ. గఫూర్, సివిల్ సప్లయి డిప్యూటీ తహసీలుదారు, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఈ కార్యక్రమంలకి పాల్గొన్నారు.

'కన్యాశుల్కం' ప్రదర్శన

మద్రాసు, డిసెంబరు 8: తెలుగు నాటక అకాడెమి ఆధ్వర్యంలో స్థానిక నడిగర్‌సంఘం హాలులో శ్రీకాకుళం నటరాజ కళాసమితి కళాకారులు నవంబరు 30న కన్యాశుల్కం నాటకం ప్రదర్శించారు.

శ్రీ టి. వి. కె. శాస్త్రి తొలుత స్వాగతం చెప్పారు. అకాడెమీ కార్యదర్శి శ్రీ రావి కొండలరావు నాటకార్యక్రమాన్ని వివరించారు

సాహిత్యాభిమాని శ్రీ పి. వి. రమణయ్య రాజా అధ్యక్షత వహించారు. నాటక, సినీ రచయిత శ్రీ డి. వి. నరసరాజు, శ్రీ అప్పారావు దొర వేదిక నలంకరించారు.

కీ.శే. గురజాడ అప్పారావు చిత్ర పటం ముందు శ్రీకుమణయ్యరాజా జ్యోతిని వెలిగించారు.

కుమారి పద్మావతి, కుమారి శారదశ్రీ గురజాడవారి దేశమును ప్రేమించుమన్నా నీతాన్ని ఆలపించారు.

సినీగేయ రచయిత శ్రీ ఆరుద్ర, శ్రీ డి. వి. నరసరాజు ప్రసంగించారు.

శ్రీకాకుళం నటరాజ కళాసమితివారు గత 30 సంవత్సరాలుగా 'కన్యాశుల్కం' నాటకాన్ని విజయవంతంగా ప్రదర్శిస్తున్నారు. 30 ఏళ్లుగా అదే పాత్రలుధరిస్తున్న కళాకారులు శ్రీయుతులు జె. వి. రామయాజులు,జె.వి.రమణమూర్తి,బి.రాము దాసు, బోగారావు, శివరావు, కాశీపతిరావు, శ్రీమతి రాజకుమారి, నాటక ప్రదర్శనకు నిరంతరం ప్రోత్సాహం యిస్తున్న శ్రీ అప్పారావుదొరను స్వర్ణపతకాలతో సత్కరించారు. మిగతాపాత్రధారులయిన శ్రీమతి బెజవాడచంద్రకళ,అన్నపూర్ణ(సినీతార)మొదలైన వారినినాటక అకాడెమీ తరపున శ్రీరమణయ్య రాజా దుశ్శాలువలతో సన్మానించారు.

కన్యాశుల్కం నాటకం రమణీయంగా ప్రదర్శించబడింది.

రాయలసీమ నుండి ఇతర ప్రాంతాల ఉద్యోగులను తరలించాలి

కడప, డిసెంబరు 8 : రాయలసీమ లోకల్ ఫండ్ ఆడిట్ ఎంప్లాయీస్ అసోసియేషన్, కడప జిల్లా బ్రాంచి ఏర్పాటు చేసిన సమావేశానికి ఇక్కడ శ్రీ ఏ. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ నయ్యూబ్ అహమద్ ప్రసంగిస్తూ, రాయలసీమ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయములలో ప్రాంతీయేతరులు దాదాపు ఇరవయి రెండు వేలమందిఉంటున్నారని అదేవిధంగా ప్రైవేట్ పబ్లిక్ సంస్థలలో దాదాపు ఇరవయి ఐదు వేలమంది ఉంటున్నారనిదీని మూలంగా రాయలసీమ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగులకు న్యాయంగా దక్కవలసిన ఉద్యోగ అవకాశాలు అన్యాయంగా అడుగంటి తిరని నష్టం ఏర్పడిందని, ఏ ప్రాంతంవారిని ఆయా ప్రాంతాలకు తరలిస్తే కొన్ని వేల నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని అన్ని విధాల జరిగిపోయిన ఈ తీవ్రమైన అన్యాయాన్ని ముఖ్యమంత్రికి వివరించడానికి ప్రతినిధులు బయలుదేరుతున్నట్లు ఆయన తెలిపారు.

రాయలసీమలోని అన్ని కార్యాలయాల్లో పనిచేస్తున్న వారందరూ ఐక్య కృషిని నిలిపి, సమాకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు. శ్రీ దావూద్‌ఖాన్ వందన సమర్పణ గావించారు. (కం)

ఎర్రగూడూరు పాఠశాలకు మరిఇద్దరు టీచర్ల నియామకానికి విజ్ఞప్తి

కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకాలోని ఎర్రగూడూరు గ్రామంలో ఉన్న సమితి ఉన్నత పాటశాలకు కనీసం యిద్దరు టీచర్లను నియమించాలని ఆత్మకూరుతాలూకా యువజన కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ మాలిక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఈ గ్రామంలో పర్యటించిన శ్రీ మాలిక్ అక్కడ ఉన్న సమితి ఉన్నత పాటశాలలో గత అయిదు సంవత్సరాల నుంచి ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు. విద్యార్థులు మాత్రం సుమారు 300మంది ఉంటారు. ఇక్కడ పేరుకు మాత్రమే స్కూలు. విద్యార్థుల పాటాల పంకతి భగవంతునికే తెలుసని అక్కడి ప్రజలు నిరుత్సాహం ప్రకటించారని, మాగోడు పట్టించుకొనే నాథుడు లేడు. మీరైనా చేయండి అని అన్నారని అన్నారు. (కం)

గ్రంథాలయానికి భవన దానం

కర్నూలు, డిసెంబరు 8 : నందికొట్కూరులో ఉన్న శాఖ గ్రంథాలయానికి శ్రీ వీరయ్య 4ర సెంట్లు గల విశాల భవనాన్ని దానం చేశారు. శ్రీ వీరయ్యనందికొట్కూరు కార్పొరేషన్లు. ఈ గ్రంథాలయం కర్నూలుజిల్లాగ్రంథాలయ సంస్థకు చెందింది. ఈ విషయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థఅధ్యక్షులు శ్రీ బి. ఎస్.రామనాథరెడ్డి, కార్యదర్శి శ్రీ జి. వెంకట సుబ్బయ్య ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. (పి. స.)

స్వాతంత్ర్య యోధుల వివతి

విజయవాడ, డిసెంబరు 3 : రాబోవు ఎన్నికలలో విజయవాడలో ఒక వికలాంగ ఎర్రాన్ని స్వాతంత్ర్యయోధులకు కేటాయించాలని రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) కమిటీకి కృష్ణా జిల్లా కాంగ్రెస్ స్వాతంత్ర్యయోధులసంఘం విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర మహాసభలు విజయవాడలో డిసెంబరు రెండవ వారంలోగాని, 3వవారంలో గాని జరపాలని సంఘం నిర్ణయించింది. శ్రీ టి. హయగ్రీవాచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు.

కడప జిల్లాకు వనస్పతి పరిశ్రమ

కడప, డిసెంబరు 8 : కోటి ఇరవై లక్షల ఇరవయి ఒక్క వేయి రూపాయల వ్యాపారం వల్ల ఒక లక్షా ఇరవయి అయిదు వేల రూపాయలు ఇరవయి రెండు మాసాలలో కడప జిల్లా సహకార మార్కెటింగ్ సొసయిటీకి లాభం చేకూరిందని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు శ్రీ టి. ఈశ్వరరెడ్డి తెలిపారు.

జాతీయ సహకారాభివృద్ధి కార్పొరేషన్ యిచ్చే అయిదు లక్షల రూపాయల మార్జిన్ డబ్బులో చెమ్మమియాపేటలోని మిల్కును విస్తృతంచరచమన్నట్లు ఆయన తెలిపారు.

ఇ. సి. శెనాల్ ప్రాంతం నుండి ఈసారి ధాన్యం సేకరించమన్నట్లు శ్రీ రెడ్డి తెలియజేస్తూ, వేరుశనగ మూడా సేకరించి అనంతపురం వేరుశనగ కాంప్లెక్స్‌కు, కరీంనగర్‌లోని మిల్కుకు సంపుతామనిలియనన్నారు.

కడప జిల్లాలో పండే వేరుశనగ పంటకు తోడుగా రాయలసీమ ప్రాంతంలో మిగతా జిల్లాలలోని పంట సేకరిస్తే మొత్తం నాల్గు లక్షల ఎకరాల వేరుశనగ పంట అభ్యమవుతుందని, ఈ పంటతో వనస్పతి పరిశ్రమ ఏర్పాటుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా పదిహేను వందల మందికి ఉపాధి కల్పించడమే గాక పరోక్షంగా ఎన్నో రైతు కుటుంబాలకు ప్రయోజనం ఉంటుందని ఆయన వివరించారు.

కడప జిల్లాలో వనస్పతి పరిశ్రమ సహకార రంగంలో నెలకొల్పుటకు తాము ప్రయత్నిస్తున్నట్లు, తెల్పుతూ ఇందుకు సాధ్యమైనంత సహాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, సుముఖంగా ఉన్నారని తెల్పుతూ ఈ పరిశ్రమను నెలకొల్పడానికి పదిహేనుకోట్లు అంచనా వ్యయం కాగలదని శ్రీ రెడ్డి వివరించారు. (కం)

భువనేశ్వర్ ఆంధ్ర సంస్కృతి సమితి రజతోత్సవాలు

భువనేశ్వర్, డిసెంబరు 8 : ఒరిస్సా రాజధానిలో భువనేశ్వర్ ఆంధ్ర సంస్కృతి సమితి రజతోత్సవాలు నవంబరు 27, 28 తేదీల్లో చాలా వైభవంగా జరిగాయి.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ జానకి వల్లభ పట్నాయక్ రజతోత్సవాలను ప్రారంభించారు. విద్యామంత్రి శ్రీ గంగాధర్ మహాపాత్ర అధ్యక్షత వహించారు. సమితి భవనం ముందున్న శాశ్వతస్థలాన్ని ముఖ్యమంత్రి విరాళంగా ఇచ్చారు.

సాయంత్రం రవీంద్ర మండపంలో జరిగిన సభకు దమరుధర ఉల్కా (కనపర్తి సత్యులు) అధ్యక్షత వహించగా అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులు శ్రీ వందేమాతరం రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక సంచికను విడుదలచేశారు.డైరెక్టరు శ్రీరామప్పు సంచికను సభ్యులకు అందజేశారు. శ్రీవందే మాతరం ప్రసంగిస్తూ, ఆంధ్రసమితి వారి కృషిని ప్రశంసించారు.

రెండవ రోజు సభకు ప్రముఖ ఒరియా కవి శ్రీ రాధామోహన్ గడనాయక్ అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి డాక్టరు దాశరథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాన వత్వమే సంస్కృతికి పునాదిఅన్నారు.

కుమారి సవిత శాస్త్రీయ నృత్యంతో కార్యక్రమం ముగిసింది. సమితి అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ఉత్సవ సంఘం తరపున శ్రీ రామచంద్రరావు, శ్రీ కె. రాజారావు ప్రసంగించారు. సభలలో వేలాదిజనం ఉత్సాహంతో పాల్గొన్నారు.

—:o:—

చీడిగలో అగ్ని ప్రమాదం

కాకినాడ, డిసెంబరు 8 : కాకినాడ తాలూకా చీడిగ గ్రామంలో ఈ నెల 4వ తేదీ తెల్లవారుజామున అయిదు ఇళ్లు తగులబడిపోయారు. 15వేల నష్టం సంభవించింది. ఇవికాక మూడు గడ్డి వాములు, ఒక పశువుల కొట్టం కూడా తగులబడినాయి. (క.)

సై. త. కళాకారుల బృందాలకు ప్రోత్సాహం

కడప, డిసెంబరు 8 : రాయలసీమ బలహీన వర్గాల సంఘం కడప వారు ఇక్కడ ఏర్పాటు గావించిన సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ పాల్గొంటూ, ఇలాటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో కూడా నిర్వహించాలని, బలహీనవర్గాల వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యంగా ఉంటున్నదని, ప్రభుత్వం ఒనగే సహకారాన్ని సర్వవిధాల సద్వినియోగపరచుకొని అభివృద్ధి చెందవలెనని కోరారు.

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమంపై 20 అంశాల కార్యక్రమాలపై సంగీతం మరియు నాటక రూపంలో సైద్యాలు తదగతులకు చెందిన కళాకారుల బృందాలను ప్రదర్శనలు యిచ్చుటకు శ్రమ అవకాశం ద్వారా ప్రోత్సహించుటకుగాను అరువేల రూపాయలు ప్రభుత్వం జిల్లా పౌరసంబంధాశాఖాధికారి ఆదీనంలో ఉంచిందని కలెక్టరు తెలిపారు.

సంఘంవారికి సంగీత వాయిద్య పరికరములు కొనుగోలు చేయుటకు వెయ్యి రూపాయలు ఇస్తామని హామీ యిచ్చిన మున్సిపల్ కమిషనరు వాగ్దానములను గౌరవిస్తానని శ్రీ ప్రసాద్ హామీ యిచ్చారు.

కడప జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ డి. ఎస్. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ, జిల్లా సాంస్కృతిక వ్యవహార మండలి కన్వీనరుగా తాము కళాకారులయిన బలహీన వర్గాల బృందం వారికి ఎన్నో కార్యక్రమాలు యిచ్చి ప్రోత్సహించానని ఆయన అన్నారు.

హిందూ పత్రికా విలేకరి శ్రీ వి. ఆర్. గోపాలకృష్ణ కూడా ప్రసంగించారు. జిల్లా సాంస్కృతిక వ్యవహార మండలి చైర్మన్‌గా జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ వరకారుల బృందానికి జ్ఞాపకార్థంగా ఒక బహుమతి ప్రదానం చేశారు.

బృందం నాయకుడు శ్రీ కె. వెంకయ్య వందన సమర్పణ గావించారు. (క)

"చిప్స్ ఎలా పుట్టాయి?"

బంగాళాదుంప చిప్స్ అంటే నోరూరనివారు అరుదు కిరకరలాడే చిప్స్ ప్రపంచమంతటా మిక్కిలి జనప్రియమైన ఆహారం. 1853 సంవత్సరంలో ఒకనాటి ముచ్చట.

అమెరికాలోని టోగస్ స్ప్రింగ్స్ అనేచోట ఒక హోటల్ ఉంది. జార్జ్‌క్రమ్ అనే అతను ఆ హోటల్‌కు సర్వరూ వంటవాడు యజమానికూడా. ఒకరోజు ఆ హోటలకు ఒకతను వచ్చాడు అతను తనకు తెచ్చిపెట్టిన బంగాళాదుంపలు బాగా ఉడకలేదని, వేడివేడిగాలేదని జార్జ్ క్రమ్‌తో విసుగ్గా అన్నాడు. జార్జ్‌క్రమ్‌కు చాలాకోపం వచ్చింది

అతను వెంటనే వంటగదిలోకి వెళ్లాడు. బంగాళదుంపల్ని కాగితమంత సన్నముక్కలుగా తరిగాడు వాటిని ఒక గుడ్డలో మూటగట్టి ఒక అరగంటపాటు ఐస్‌వాటర్‌లో ఉంచాడు. తర్వాత వాటినితీసి బాగా కాగిన నూనెలో వేశాడు. అవి ఉడికి పైకి తేలిన వెంటనే బయటకు తీశాడు వాటిమీద ఉప్పు, కారంపొడులు చల్లాడు అంతకుముందు తన బంగాళదుంపలు బాగాలేవన్న వ్యక్తిముందు పెటాడు. అతను వేడిగా కరకరలాడుతున్న ఆ చిప్స్‌ను తింటున్నంతసేపు క్రమ్‌ను విపరీతంగా పొగుడుతూనే ఉన్నాడు. ఇదిచూసి హోటల్‌కు వచ్చిన వాళ్లందరూ ఆ చిప్స్‌ను తిని ఎనలేని ఆనందాన్ని వ్యక్తపరిచారు తర్వాత జార్జ్ క్రమ్ హోటల్ చిప్స్ స్పెషల్‌గా పేరు పొందింది క్రమంగా చిప్స్ అమెరికా దేశ దేశాలన్నిటికీ ప్రాకాయి

1886 లో తనకోపంలో జన్మమెత్తిన చిప్స్ ప్రపంచవ్యాప్తంగా ఇంత జనప్రియతను పొందుతాయని బహుశ జార్జ్‌క్రమ్ ఊహించకూడ ఉండడు. ఈ రోజున అమెరికాలో చిప్స్ పరిశ్రమ 2.2 దశలక్ష డాలర్లను గడిస్తున్న పెద్ద పరిశ్రమగా రూపొందింది

[అనసూర్యమ్మ]

ప్రొద్దుటూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటుకు చైర్మన్ సుబ్బారెడ్డి విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, డిసెంబరు 7 : దాదాపు 3500 పదవ తరగతి విద్యార్థులకు ప్రొద్దుటూరు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియెట్ సీట్లు రెండు వందలు మాత్రం ఉన్నాయనీ, అవి చాలక ఎంతో మంది బలహీన వర్గాల వారు తమ చదువులకు స్వస్తి చెప్పవలసి వస్తోందనీ, అందువల్ల ఒక ప్రత్యేక ప్రభుత్వ జూనియర్ కాలేజిని ఏర్పాటు చేయాలనీ మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేసారు.

ఆయన తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

రాయలసీమలో రాజకీయ సాహిత్య సాంస్కృతిక వ్యాపారాలకుకేంద్రమైన ప్రొద్దుటూరులో ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ జూనియర్ కళాశాల అయినా లేకపోవడం చాలా విచారకరమైన అంశం. కిరువు కాటకాలకు తరచు బలి అవుతున్నానిలద్రొక్కుకునిరాష్ట్రసాంస్కృతిక కేంద్రాలలో ఒకటిగా భాసిస్తోంది. ఒక్క ప్రొద్దుటూరు పట్టణంలోనే 10 హైస్కూళ్ళున్నాయి. పదవ తరగతి విద్యార్థులు దాదాపు మూడువేల మంది ఉన్నారు. చుట్టుపట్ల మన్నూ మరి తొమ్మిది హైస్కూళ్ళనుండి సుమారు



రేపే బ్రహ్మాండమయిన విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

రేపటి నుండి 12 వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

వెంకటేశ్, వీనా, శ్రీదేవి, విమల్ : 11-00 2-00 6-00 8-45

రాజేశ్వర్, తిరుమల, సత్యం, రాధిక : 11-45 2-45 6-45 9-30

వెంకటేశ 70ఎంఎం	రాజేశ్వర్	మీరా ఏ/సి
ఏ/సి—హైదరాబాదు	సికిందరాబాదు	కైరతాబాదు
శ్రీదేవి	తిరుమల 70ఎంఎం	విమల్ 70ఎంఎం
ఏ/సి—విజయవాడ	ఏ/సి—నాదర్‌గుల్	ఏ/సి—బాలానగర్
రాధిక	సత్యం 70 ఎంఎం	శ్రీనివాస
కాప్రా	ఏ/సి—అమీర్‌పేట	రామచంద్రాపురం
వెంకటేశ్వర	కాకతీయ 35ఎంఎం	అశోక్
పటాన్‌చెరు	ఏ/సి—వరంగల్	ఏ/సి—హనుమకొండ
నర్తకి	రాజరాజేంద్ర	వెంకటేశ్వర
ఏ/సి—ఖమ్మం	విజయవాడ	కరీంనగర్
శ్రీనివాస	మిర్యాలగూడ	నటరాజ్ మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్ రోజూ ఉ॥ 11 నుండి 1 గం. & సా. 4 నుండి 5 గం. వరకు. నైజాం: శ్రీ కాయికృష్ణ

రేపే విడుదల

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో

విజయవాడ	...	లక్ష్మి టాకీస్
విజయవాడ	...	శేష్ మహల్ (ఏ.సి.)
గుంటూరు	...	లిటిల్ కృష్ణ
విశాఖపట్నం	...	కమల్ థియేటర్
రాజమండ్రి	...	కుమారి పిక్చర్ ప్యాలెస్
నెల్లూరు	...	మాధవ్ థియేటర్
హైద్రాబాద్	...	దిల్ షాద్ (ఏ.సి.)
హైదరాబాద్	...	కోణార్క్ 70 ఎంఎం(ఏ.సి)
హైద్రాబాద్	...	మీరా డీలక్స్ (ఏ.సి.)
సికింద్రాబాద్	...	ప్యారడైజ్ (ఏ.సి.)
అనంతపురం	...	రఘువీర్ టాకీస్
కర్నూలు	...	విక్టరీ టాకీస్



పద్మా సుబ్రహ్మణ్యం సాటిలేని నృత్యం

ప్రముఖ భరతనాట్య నర్తకి పద్మా సుబ్రహ్మణ్యం ఎన్నో విదేశాలలో ఎన్నోసార్లు నృత్యం చేసి భారత నృత్య కళ్ళకు ప్రకాశనమనేవిన అనమాన కళాకారిణి. ప్రాచీన గ్రంథాల పరిశోధనతో తంజావూరు, చిదంబరం దేవాలయ శిల్ప చిత్రములను తన సొంతసొమ్ముగా చేసుకొని, ఎన్నో కిరీటములు అందుకున్న నర్తకి, కళా సాగరం 15 వ వార్షిక సాంస్కృతిక ఉత్సవాలమొదటిరోజున కీచక హెమ్మాలి అవరణలో ప్రదర్శన కన్నులందు పుగా అనుకుంది.

రాగమాలిక జతస్వరంలో నరికొత్త "అడుగు"లతో నృత్యం చేశారు. వరకక్తి నటనము, సుబ్రహ్మణ్య భారతి తమిళములో "అడుంకూత్తు"అనే వర్ణం చిన నేయమును, నృత్య అభినయముతో రంజింపచేశారు.

మాధుర్య గాత్రంతో రాగభావము, లయ ఎప్పటికంటి గానము చేయటం ఒక విశేషం.

పైరవి రాగాలాపనచేసి "ఉన కారము" (త్యాగయ్య) మరకతమణి రాగ లాపనతో "హిమాద్రిసుతే" (త్యాగరాజ) కృతులను స్వరకల్పనలతో వివరించారు.

"దేవాదిదేవా" "నీకపతే" "వగ మోము గనలేవి" "నీకరే రాదురవం" తిల్లానా ముఖ్యాంశాలు.

శ్రీ నేతి శ్రీ రామశర్మ వయొలిన్‌పై శ్రీ నారాణి మృదంగంపై సహకరించారు.

అటుపిమ్మట శ్రీ మతుర్ల శివరాం శిష్యబృందం కొన్ని పాటలను గానం చేశారు. (కాను)

ఆట - పాట - మాట

లలితకళాదర్శిని

దాసు బాలమురళి తిరుపతి ఆస్థాన గాయకుడుగా ఎన్నుకొన్నప్పుడుగా పనిచేసిన రాగమాలికకృతి "గానలోల"ను వాక్యమాదిగా. అన్నమయ్య "భావయామి" (యదుకాంభోజి) హంసానంది శిల్పాలా ప్రదర్శించారు. శ్రీమతి త్యాగరాజ కాలక్షేప గాత్రము. శ్రీమతి పద్మరాజ పట్టుపాంగం, కా గ స్వ వాద్యదంగం, వెంకటేశ్ వేణువు, కాను వయొలిన్‌పై సహకరించి, నృత్య ప్రదర్శనకు శోభను చేకూర్చారు.

సుధా పరమహంస మాధుర్య కచేరి

శ్రీ త్యాగరాయ గానసభ నవరాత్ర సాంస్కృతిక కళాసమితి జరుపు అధ్వర్యంలో కుమారి సుధా పరమహంస కర్నాటక గాత్రకచేరి ప్రేక్షకులను ఆనందింప చేసింది.

అరుణమౌళి కచేరీ

కీ. శే. మైసూరు టి. చౌడయ్య శిష్యురాలు శ్రీమతి అరుణ మౌళి, శ్రీ త్యాగరాయ గానసభ హాలులో కర్నాటక సంగీత గాత్రకచేరి ఉత్సవ స్థానులో జరిగింది. రాగాలాపన నిరోధ, స్వరకల్పనలలో ఆమె పాండిత్యం వక్కాణ స్ఫురించింది. "ఏరా బాపె" అనే వర్ణనుతో పాంప్రదాయంగా ప్రారంభించి, "పిది విదాయక" (శెజ్జుల ప్రియ రాగం), "నీకపి పాపుదని" (కాపి నారాయణి రాగం), వివరించారు, శ్రీ రంగని రాగాన్ని విపరంగా ఆలపించి. "పొగడుగా మృదంగా" (త్యాగయ్య). "వర నారద నారాయణ" (విజయశ్రీ) "నరదాపో మిచ్చితే" (శివ పాట) ప్రేక్షకులను మెప్పించారు

తొడిరాగం ముఖ్యాంశం. ఆలాపన కావం వివరించి "ఏమి చేసితే నేమి" (త్యాగయ్య) కృతి నేరుతు స్వర్ణ కల్పనలతో, సంగీత రసికులను మెప్పించారు. రాగమాలిక శ్లోకము. పురందర పదములు, తమిళ గీతాలతో ముగించారు.

శ్రీ పర్మాల వేంకటేశ్వరరావు మృదంగంపై, వాయిలిన్ "నరసి" జాగుంది. శ్రీ అశ్వత్థ మల్లికార్జునశర్మ వయలిన్‌పై సహకరించారు. వనపర్తి సంస్థానాధిపతి పాంస్కృతిక కళా సమితి, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కచేరి ఏర్పాటుచేశారు.

గోవిందరాజన్ గాత్ర కచేరీ

కళాసాగరం ఉత్సవం రెండోరోజున ప్రముఖ కర్నాటక సంగీత విద్వాంసుడు పిపి వేనద్య గాయకుడు శ్రీ కర్నాటి గోవిందరాజన్ కచేరి రసికులను అకర్షించింది. మృదంగం, వయలిన్‌లతో పాటు, మోర్సింగు, కంజీర, మరియు ప్రక్కవాద్యాలతో లయ తప్పక స్వర కల్పనలతో గానం చేయడం ఒక ప్రత్యేకత.

పురందరదాసు "గజవదన పెడుపేవ" అనే కన్నడ కృతితో ప్రారంభించారు. రెండు అపూర్వ కృతులను వివరించారు. "నవవిధం" అనే అపూర్వ రాగ త్యాగయ్య కృతి "తేమిదెల్ల పెదలువద్దు పేరో", దీక్షితుల కృతి "మహిషాసుర మర్దనీం" (నారాయణి రాగం) మరొక అపూర్వ అంశం.

కల్యాణి రాగం ఆలాపన అతని కాంక్షను సంపదను దాటింది. ఎన్నో తమిళ గీతాలను, కొన్ని ఏపి కీర్తనలను గానం చేశారు.

పక్కవాద్యకారి త్రిపుర కాళములో, "కల్యాణ వదగు వాద్యాలు పాల్గొనుట ఒక లయ గాంధుగా రసికులను మెప్పించినది. వయలిన్‌పై రామయ్య, మృదంగంపై భాస్కరుడు, కంజీరపై త్యాగం మంజీర్ మరుంపై సుకుమార్ మోర్సింగుపై వక్కిరు ప్రసాదు సహకరించి మెరుగులు దిద్దారు. —కాను,

రాష్ట్రంలో 25 టెలిఫోన్ మండలాలు

నల్గొండ, డిసెంబరు 8:

రాష్ట్రంలో ఇంటర్‌కనెక్షన్ టెలిఫోన్స్‌కు సంబంధించిన 13మండలాలుండగా ప్రస్తుతం 26 మండలాలుగా విభజించినట్లు రాష్ట్ర టెలిఫోన్ కమ్యూనికేషన్ జనరల్ మేనేజర్ శ్రీ హనుమాన్ నాయక్ తెలియజేశారు.

టెలికమ్యూనికేషన్స్ రంగంలో రాష్ట్రం ఆగస్టువరకు సాధించిన వివరాలను నల్గొండ పార్లమెంట్ సభ్యుడు శ్రీ టి. దామోదర్ రెడ్డి తెలిపారు.

ఇటీవల నల్గొండలో కొత్తగా ఏర్పాటైన టెలికమ్యూనికేషన్ డివిజనల్ ఇంజనీరు కార్యాలయాన్ని శ్రీ రెడ్డి ప్రారంభించగా శ్రీ చౌదరి ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

నూతనంగా ఇచ్చిన 100 టెలిఫోన్ కనెక్షన్లతో నల్గొండలో ప్రస్తుతం 500 టెలిఫోన్ కనెక్షన్లు ఉన్నాయి. మరో 100 టెలిఫోన్ కనెక్షన్లకోరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

రాష్ట్ర చేనేత శాఖమంత్రి శ్రీ వి. సోమన్నరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. (హ. న.)

ఎన్నికల బందోబస్తు : రిటయిర్ పోలీసు అధికారులకు అవకాశం

హైదరాబాదు, డిసెంబర్ 8:

8వ జనవరి 5 న జరిగే అసెంబ్లీ ఎన్నికల నందర్భంగా పోలీసు బందోబస్తుకి రిటయిరయిన పోలీసు అధికారులను నియమిస్తామని పోలీసు డైరక్టరు జనరల్ ఐ. జి. ప్రకటించారు. రద్దుగా ఉన్న పోలీసు అధికారులు వారి వారి విధి నామాలు సంతరించిందిగా పైఅధికారులు కోరారు. డ్యూటీచేసిన రోజులకి భృతి ఉంటుంది.

రైల్వే కోడూరు నియోజకవర్గానికి మాదిగ అభ్యర్థి ఉండాలని పట్టు

కడప, డిసెంబరు 8:

కడప జిల్లా రైల్వే కోడూరు ఎస్. సి. నియోజకవర్గానికి కాంగ్రెసు (ఐ) అభ్యర్థిగా అడ్వకేటు దొరసామికి టికెట్ ఇవ్వకపోవలసిందిగా కడప జిల్లా మాదిగ సంక్షేమ సమితి అధ్యక్షులు, సంఘ సేవకుడు శ్రీ వై. తిరుమలయ్య ప్రధాని శ్రీమతి గాంధీకి పి.సి.సి. వెంకటస్వామి నిజ్జలు మరొకరు. గత 30 ఏళ్ళలో మాదిగల పట్టిలేని ఎవరూ పట్టించుకోలేదని ఇప్పటికైనా సమయం మించిపోలేదని ఆయన అన్నారు. (కం)

వెనుకబడిన తరగతుల డిమాండ్

వికారాబాద్, డిసెంబరు 8:

రంగారెడ్డి జిల్లాలో వెనుకబడిన తరగతులవారి సంఖ్య అత్యధికంగా ఉన్నందున వచ్చే విధానసభ ఎన్నికలలో యువకుడు ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్యకు పార్టీ టికెట్టు ఇవ్వాలని జిల్లా వి విద్యార్థుల సంఘం కాంగ్రెస్ (ఐ) కి విజ్ఞప్తి చేసింది. సంఘం అధ్యక్షుడు శ్రీ వెదయానందం, ప్రధాన కార్యదర్శి శ్రీ కి రామకృష్ణ ఒక ప్రకటనలో కోరుతూ టికెట్ ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కొనసాగించి గిలబడి హెచ్చరించారు.

మారిషస్ ప్రధాని భారత్‌కి రాక

పోర్టులూయిస్, డిసెంబరు 8

మారిషస్ ప్రధాని శ్రీ అనిరుద్ జగన్నాథ్ ఈనెల 16 నుండి కొద్దిరోజులపాటు భారతదేశాన్ని సందర్శిస్తారు. ప్రధానిగా ఆయన ఈ దేశానికి రావడం ఇదే ప్రథమం. ఆయన ఇక్కడి నుండి రిపబ్లిక్ వెడతారు.

వోటు ఎవరికి?

... నోటేస్తే కామందుకా? కాలేజి సీటిప్పించిన సర్పంచ్‌కా? లేక కీలో బియ్యం, పాలు ధర తంచిపెట్టిన సేటుగారి చిన్నబ్బాయికా? ఎవరికి వోటు? నేటి మన్యల కక్షుల బాసులో మనం ఎవరికి వోటేస్తాం? ...? బాలెట్ పెట్టెకు చేరేముందు ప్రతిఒక్కరు పదిని తీర్చిన పుస్తకం 'వోటు ఎవరికి?' ఉచిత ప్రతులకు వ్రాయండి.

అమృతపాణి, పి. బి. నెం. 1588, సికిందరాబాదు-500003.

Kuchi

విజయవంతమయిన 6 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30 6-00 9-00

రూ. 10,000/- బహుమతులు గెలవండి!

ఈ చిత్రంపై వ్యాస రచన పోటీలో పాల్గొనండి.

ఆకలి వేసినప్పుడు భోజనం చేసి ఎంగిలి విస్తరాకును పారేస్తాము కాని దానికోసం కదా? మళ్లీ ఆకలి వేసినపుడు పారేసిన విస్తరాకును తెచ్చి దాంట్లోనే భోజనం చేయము కదా? క్రొత్త విస్తరాకులో తింటాము! అవునా?



దర్శకత్వం: దాసరి నారాయణరావు.

సంధ్య 35 ఎంఎం ఏ/సి— హైదరాబాదు నటరాజ్ ఏ/సి— సికిందరాబాదు

రోజూ ఉదయం 11-15 గంటలకు

కాకతీయ 35 ఎంఎం ఏ/సి— వరంగల్

— నైజాం: శ్రీ కాయికృష్ణ

ప్రకటన

[illegible] రౌడీరాణి (అడల్ట్స్ ఓన్లీ) [illegible] 1.12.82 నుండి [illegible] ఇక్కడ అల్పి హక్కులు మాదే ఉన్నవి. కావున మా అనుమతి లేకుండా [illegible] ప్రదర్శించినా [illegible] తగిన చర్యలు తీసుకోవలసి వస్తుంది. తెలియజేయుటకు తెలియజేస్తున్నాము.

లక్ష్మి [illegible]

[illegible]



శాశ్వత కృత్రిమగుండె: శస్త్రచికిత్స తరవాత రోగి పరిస్థితి మెరుగు

హార్టర్‌కేసిటీ, డిసెంబరు 8:

ప్రపంచంలో మొట్టమొదటి సారిగా శాశ్వత కృత్రిమ గుండె కాయను నిలిపించుకొన్న బార్నీక్లార్క్ శనివారం ఆరు రేషన్ జరిగిన తరవాత విశ్రాంతి తీసుకొంటున్నారు. ఆతనిపరిస్థితి అపాయకరంగానే ఉన్నా నిలకడగా ఉందని డాక్టర్లు అన్నారు. ఇంక కొద్ది రోజుల్లో ఆస్పత్రిలో ఇచ్చే ఆహారం పెడితే లేచి తిరగగలుగుతారు. శ్వాసకోశాల్లో ఆరోగ్యానికి డాక్టరు చేసిన రెండోశస్త్రచికిత్స మామూలుగా చేసేదే అని డాక్టరు చెప్పారు. శస్త్రచికిత్స చేసిన డాక్టర్ల బృందానికి నాయకుడైన డాక్టరు విలియం ఇర్విన్ తన రోగిని రాత్రంతా కనుగొని రెప్పలా చూడడం కొంటున్నాడు. కార్డియాలజిస్టులతో కాస్త మెరుగు తిప్పడిన పెంటనే ఇతర రోగులను అయన పరీక్షించడం మొదలుపెట్టారు.

మధ్యాహ్న భోజన కార్యక్రమం: ఏకోపాధ్యాయ పాఠశాల ప్రారంభం

నల్గొండ, డిసెంబరు 8:

మిర్యాలగూడా పంచాయతి సమితి ఆధ్వర్యంలోని 50 ఏకోపాధ్యాయ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉండగా అక్కడి ఉపాధ్యాయులే వంట చేయాల్సిన దుస్థితి ఏర్పడగా విద్యార్థులు వంట చెరుకు తీసుకొని రావాల్సిన స్థితి ఏర్పడింది.

ఈ పాఠశాలల్లో వంటకార్మికు, వంట చెరకు లేకపోవడం గోదవియుతుని ఇటీవల మిర్యాలగూడా పంచాయతి సమితి సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు విచారం వ్యక్తం చేశారు. ఇతర పాఠశాలల్లో 40 నుండి విద్యార్థులకు ఒక వంటమనిషి వంటకు వియమించినప్పటికీ, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో నలుగురు ఉన్నా వంటమనిషి లేడనీ, ఇది ఇలా ఉండగా, విద్యార్థులకు వగం భోజనం మాత్రమే పెడుతున్నారనీ సర్పంచ్ శ్రీ గాదె రాంరెడ్డి కోఆప్టెడ్ సభ్యురాలు శ్రీమతి కె. రామలక్ష్మి ఆరోపించారు.

సామూహిక అడపుం పెంపకంలో తమ గ్రామాలకు సరిగ్గా చెట్లు, మొక్కలు అందడం లేదని మొల్కపల్లం సర్పంచ్ శ్రీ జవార్థనరెడ్డి ఆరోపించారు.

త్రివాదుల అరెస్ట్

నల్గొండ, డిసెంబరు 8:

నల్గొండ జిల్లా ఆలేరు తాలూకాలో కొలనుపాక, దిబ్బగూడూరు, మంతపురి, ఉంగుటూరు గ్రామాలలో ప్రజలను కూలీలను పెట్టి పట్టపి. పని చేయవద్దని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని రెచ్చగొడుతున్నారన్న ఆరోపణపై ఆయా గ్రామాలలోని త్రివాదులకు చెందిన కొంతమందిని పోలీసులు ఇటీవల ఇక్కడ అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో ఉంగుటూరు సర్పంచ్ శ్రీ కె. నరసింహారెడ్డి, ఆలేరు తాలూకా రైతుకూలీ సంఘం అధ్యక్షుడు శ్రీ వీరారెడ్డి ఉన్నారు.

పక్షపాతరహితంగా ప్రభుత్వం దమన నీతితో తమ కార్యకర్తలను అరెస్టు చేసిందని సి. పి. ఐ (ఎం. ఎల్) పౌర హక్కుల సంఘం నాయకులు ఆరోపించారు. (హ. న.)

మహిళలకు న్యాయ సలహా శిబిరాలు

హైదరాబాదు, డిసెంబరు 8:

ఆంధ్ర మహిళా సభలో మహిళలకు న్యాయసలహా శిబిరం ప్రారంభించి దాన్ని కొంతమంది మహిళా న్యాయవాదులు పూనుకున్నారు. 4 గురు అధ్యక్షులను నియమించినట్లు చైర్మన్ శ్రీ ఐ. పాండురంగారావు తెలిపారు. బైరతాబాదు నెహ్రూనగర్ లో మ, 1 న పులకేశి మహా కమ్యూనిటీ హాలులో ఈ శిబిరాలు నడిచేస్తాయి.

త్రిపుర ఉపజాతి జుబా సమితితో ఇం. కాం. ఎన్నికల సర్దుబాటు

అగర్తల, డిసెంబరు 8:

త్రిపుర శాసన సభకు రానున్న ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్ పార్టీ త్రిపుర ఉపజాతి జుబా సమితితో ఎన్నికల సర్దుబాటు మాత్రమే చేసుకుదుద్దుకొన్నది.

ఇందిరాకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీమతి రాజేంద్ర కుమారి బాజ్‌పాయ్ వెల్లడించారు,

ఇదికేవలం ఎన్నికల సర్దుబాటు మాత్రమే నని ఎన్నికల పొత్తుగాని మిశ్రమ పక్షంగాని లేదని శ్రీమతి బాజ్‌పాయ్ స్పష్టం చేశారు, రెండు పార్టీలు తమ తమ ఎన్నికల ప్రణాళికలను వేరు వేరుగా తయారు చేసుకుంటాయని ఆమె అన్నారు.

రాజ్యాంగంలోనికి 6 వ షెడ్యూలు క్రింద గిరిజన స్వయం పాలక మండలిని ఏర్పాటు చేయాలన్న సమితి డిమాండ్ పై ఈ దశలో ఎలాంటి హామీనీ చేయటం సాధ్యంకాదని ఈ విషయాన్ని జుబా సమితి నాయకులకు తెలియజేసినట్లు ఆమె అన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన జరిగిన జాతీయకక్షిలోపల పనిచేస్తున్న సమితికి గిరిజనుల లోని త్రివాద వర్గాలలో ఎలాంటి సంబంధాలు లేవనీ అందువల్ల అది త్రివాద పక్షం లేదనీ అమే అన్నారు.

పెదిదా, వట్టేంద బద్ధ గిరిజన యువకులను సర్వదా దూరంగా అట్టిపెట్టే వదనీతులను కల్పించ రాదని జాతీయ ఉపన నాహాలో కలిసిపోయే అవకాశం వారికి కల్పించాలని శ్రీమతి బాజ్‌పాయ్ అన్నారు.

ఆయుర్వేద బోర్డు ఆఫీసులో అగ్నిప్రమాదం

సిమ్లా, డిసెంబరు 8

చోటా సిమ్లాలో ఒక ప్రైవేటు భవనంలో పెరిగిన అగ్ని ప్రమాదం సంభవించి భవనం పూర్తిగా కాలిపోయింది. ఈ భవనంలో ఆయుర్వేద బోర్డు కార్యాలయాలు, ఆరోగ్య శాఖ కార్యాలయం ఉన్నాయి.

ఈ భవనం హిమాచల్ ప్రదేశ్‌లో ఆయుర్వేద మందుల ప్రయోగశాలగా, మందులను నిల్వచేయడానికి కూడా ఉపయోగపడుతున్నది. ఇక్కడ అధికారిత్వాన్ని తెల్పలేదు.

ఈ అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించలేదు.

అగ్నిప్రమాదం ఫలితంగా అస్తికి, మందులకు కలిగిన నష్టం సుమారు రు. 10 లక్షలు ఉన్నట్లు అనధికారుల అంచనా. మందులలో లగులబడిపోయిన వస్తువులలో అరిదైన యంత్రపాత్రి కూడా ఉన్నది.

గృహ నిర్వహణ శాస్త్ర విద్యార్థినుల సమస్యలపై చర్చలు

హైదరాబాద్, డిసెంబరు 8:

గృహనిర్వహణ సాంప్రదాయాలను వెంటనే ప్రణాళిక బద్ధం చేసి పాఠ్యప్రణాళిక ఒకేవిధంగా వుండేటు చూడాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ బి. ప్రభాకర్ రెడ్డి నొక్కి చెప్పారు, ఆంధ్ర నాగార్జున హోంసైన్స్ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాలులు, అధ్యాపకులు పాల్గొన్న సమావేశంలో మాట్లాడుతూ పాఠ్యప్రణాళికలు వేరువేరుగా వుండడంవలన ఎదురయ్యే ఇబ్బందులను ప్రస్తావించారు. కాకతీయ, గుంటూరులోని కొంతమంది కళాశాలల ప్రిన్సిపాలులు ఎం. సి. ఎ. యు, అధ్యాపకులు, సమావేశమై ఉన్నత విద్యావిధానంచ పరిశీలించి సలహాలను తెలియచేయవలసిందిగా కోరారు. పరస్పర చర్చలు వర్తమానాలు ద్వారా సెలవులు యూనిఫారంగా వుండేటట్టు చూడాలన్నారు. తెలుగు ఇంగ్లీషు మీడియం విద్యార్థినులకు వృత్తి విద్యాకోర్సులలో ప్రవేశం ఇచ్చే అవకాశాలు పరిశీలించాలన్నారు.

రిజిస్ట్రారు శ్రీ షేక్ మౌలాసా సమావేశపిఠాధిపతి అయినందున వేంకటేశ్ చర్య తీసుకోగలమన్నారు.



అమృతాంజన్‌కే తెలుసు జలుబు బాధ

ఒక్కసారి వాసన జాస్తే జలుబు పూర్తిగా తగ్గిపోయినట్టు తెలిసి పోతుంది. కాగితం మీద కొంచెం అమృతాంజన్ పూసి చేయండి. మీ జలుబు అప్పటికప్పుడు మటుమాయం చెప్పగలదు.

మార్కెట్ లో ఇతర మందులలాగ కాక కొద్ది వుండే బోట అమృతాంజన్ పై చర్మపొల్లు ప్రభావం గుండం అతి త్వరగా ఇట్టే కలిగిస్తుంది. శక్తివంతమైన 10 రోజులకు సరిపడు మందు సి.బి.వరకు రాధలను కలిగించదు.

35 సంవత్సరాల సైంటిక ప్రసిద్ధిగల అమృతాంజన్ వెనుకకు. ఒంటి

నొప్పులు, మరియు తల నొప్పులకు కూడా బాగా పనిచేసే అమోఘంగా నివారిస్తుంది.

ఈ బాధలు అనుకోకుండా వస్తాయి మరి అందుకే చేతికి అందుబాటులో అమృతాంజన్ వుండటం మంచిది. ఎప్పుడు అవసరమవుతుందో మీ కసలు తెలియదు.

అమృతాంజన్

శీఘ్రనివారిణి. నమ్మకమైనది. ఏ ఇతర బాధనూ కలుగచేయదు